జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 11 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 34 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పల్లెలకు సాంకేతికత..

- తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్
- ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధర్ బాబు అన్నారు. చివరి గ్రామం,

మిగతా1 2లో..

## గ్రూప్ 1 మెరిట్ లిస్ట్ విడుదల

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ ప్రక్రియ చుట్టూ ఓ వైపు వివాదాలు చుట్టుకుంటే.. మరోవైపు టీజీపీఎస్సీ మాత్రం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ఇటీవల జనరల్ ర్యాంకింగ్స్ విడుదల చేసిన కమిషన్ తాజాగా గ్రూప్ 1 మెరిట్ జాబితా సైతం వెల్లడించింది. ఇందులో భాగంగా ధ్రువపత్రాల పరిశీలన కోసం టీజీపీఎస్సీ 1:1 నిష్పత్తిలో మెరిట్ జాబితాను ప్రకటించింది. గ్రూప్ 1 పోస్టులకు ఇంటర్వ్యూలు

మిగతా 2లో..

ముంబై పేలుళ్ల సూత్రధారి అయిన తహవూర్ రాణా భారత్ కి చేరుకున్నాడు. ఎట్టకేలకు యూఎస్ నుంచి స్పెషల్ ఫ్లైట్లో అతన్ని అధికారులు ఇండియాకు తీసుకువచ్చారు. స్టాండ్‌బైగా అత్యంత సురక్షితమైన మార్క్‌మెన్ వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచారు. ఇది ఎలాంటి దాడినైనా తట్టుకునే శక్తివంతమైంది. ప్రస్తుతం అత్యంత భారీ భద్రత నడుమ బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో తీహార్ జైలుకు తరలిస్తున్నారు. హై ప్రొఫైల్ వ్యక్తులు, ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్‌లను మాత్రమే తరలించేందుకు ఈ వాహనం ఉపయోగిస్తారు. తహవూర్ రాణాను ప్రధానంగా విమానాశ్రయంలో దిగగానే బుల్లెట్ ప్రూఫ్ వెహికల్ లోకి అతడిని షిఫ్ట్ చేసి సాయుధ బలగాల స్పెషల్ అండ్ టాక్టిక్స్ కమాండోల రక్షణతో ట్రాఫిక్ క్లియర్ చేస్తూ కాన్వాయ్‌లో అతన్ని తీసుకెళ్లారు.

# ఎట్టకేలకు భారత్‌కు తహవూర్ రాణా

- రాణా అప్పగింత భారత్ దౌత్య విజయం
- అమెరికా కోర్టుల్లో మూసుకుపోయిన దారులు
- భారత్‌కు అప్పగించిన అమెరికా
- తహవూర్ రాణా ఆటకట్టించిన ఆనాటి ఎఫ్‌బీఐ
- నేడు ఎన్ఐఏ చీఫ్‌గా విచారణకు సిద్ధం
- తహవూర్ రాణా పాక్ జాతీయుడు కాదు
- అతను కెనడా పౌరసత్వం కలిగి ఉన్నాడు
- పాకిస్థాన్ తప్పించుకునే యత్నం



ముంబై,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): ముంబయిలో 16 ఏళ్ల క్రితం జరిగిన ఉగ్రదాడిలో 10 మంది ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఆ దాడికి కీలక సూత్రధారుల్లో ఒకడిగా భావిస్తున్న తహవ్వూర్ హుస్సేన్ రాణాను పలు కేసుల్లో అమెరికా గతంలోనే అరెస్టు చేసింది. అయితే, ముంబయి దాడి కేసులో విచారించేందుకు గాను అతడిని భారత్‌కు తీసువచ్చేందుకు దాదాపు 14ఏళ్లు పట్టింది. దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రాణా చిన్ననాటి స్నేహితుడు. హెడ్లీ తండ్రి పాక్ దౌత్యవేత్త కాగా తల్లి అమెరికా దేశస్థురాలు. బాల్యంలో పాకిస్థాన్‌లో గడిపిన హెడ్లీ, రాణా చదివిన సైనిక పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం అమెరికా వెళ్లినప్పటికీ పాక్ ఉగ్రసంస్థతో హెడ్లీ సంబంధాలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే బిజినెస్ కన్సల్టెంట్‌గా భారత్‌లో పలుమార్లు పర్యటించాడు. ఇతడికి తన ఇమిగ్రేషన్ సంస్థ తరఫున తహవ్వూర్ సాయం చేసినట్లు- సమాచారం. ముంబయి దాడులు జరిగిన ఏడాది అనంతరం 2009 అక్టోబరులో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ చేతికి రాణా చిక్కాడు. లష్కర్-ఏ-తొయిబా తోపాటు, డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నాడనే అభియోగాలపై షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్‌ఏంజెలెస్‌లోని

మిగతా 2లో..

## కానిస్టేబుల్ పోస్టులకు ఎట్టకేలకు మోక్షం

- నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయండి
- అత్యున్నత ధర్మాసనం కీలక తీర్పు
- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం



హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత ధర్మాసనం రాష్ట్ర హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తీర్పులు వెలువరించింది. ఈ మేరకు బుధవారం విచారణ జరపగా జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి ప్రతిపాదించి రెండు నెలల్లోపు మొత్తం నియామక ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డును ఆదేశించింది. అలాగే ఇప్పటికే పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు

మిగతా 12లో..



ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రాథమిక స్థాయిలో మార్పులు తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఒకటో తరగతి నుంచే స్టార్టయ్యే స్కూల్స్‌కి బదులు ప్రీ-స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను సైనిక్ స్కూల్ స్థాయిలో తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ సూచించారు. ఇందుకోసం అవసరమైన నిధులు ప్రభుత్వం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారని చెప్పారు. ప్రైవేట్ కంపెనీలు సామాజిక బాధ్యతగా స్కూల్‌కు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్

- ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్
- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన




హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని

మిగతా 2లో..

## శాంటో డొమింగాలో ఘోర ప్రమాదం

- నైట్‌క్లబ్‌లో కూలిన పైకప్పు
- ఘటనలో 184 మంది దుర్మరణం
- మరో 145 మందికి తీవ్ర గాయాలు
- శిథిలాల కింద మరిన్ని మృతదేహాలు
- చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం



శాంటో డొమింగా, ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగాలో నిన్న నైట్ క్లబ్లో పైకప్పు కూలీ 184 మంది వరకు చనిపోయారు. ఇందులో మరో 145 మందికి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నైట్ క్లబ్ ప్రమాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే శిథిలాల కింద మరిన్ని మృతదేహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రమాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే బాడీలను కుటుంబాలకు అందించడంలో ఆలస్యం అవుతూ కాస్త గందరగోళం కూడా నెలకొంది. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మారిపోవడంతో సమస్య ఎదురవుతుందని అధికారులు చెబుతున్నారు.మంగళవారం నైట్ క్లబ్ నిర్వహిస్తున్న సమయంలో

మిగతా 12లో..

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

### ప్రభుత్వ అధికారులతో సాధికారిక కమిటీ భేటీ

### నివేదిక సమర్పించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ తో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని



పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ-ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి

హైదరాబాద్,ఏప్రిల్10( ప్రజాజ్యోతి): బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నారు. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బీజేపీదే అధికారం

- రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

హైదరాబాద్,ఏప్రిల్10( ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ

మిగతా 12లో..

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

- పలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్..
- పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- మరో మూడ్రోజులు ఉరుములతో వర్షం
- తెలంగాణకు ఐఎండీ హెచ్చరిక



హైదరాబాద్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న

మిగతా 2లో..

# సంపాదకీయం

## కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గరు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోదీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోదీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచిది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్ధంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్దికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.




# యంగ్ ఇండియా నా బ్రాండ్

మొదటిపేజీ తరువాయి..

చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ–ని ఏర్పాటు– చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని



తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమిని ఏర్పాటు– చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ–స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు– కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా. .అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ–లో కూడా పెద్ద కంపెనీలు పోటీ– పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు– పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు–.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు– స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ– పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 మెరిట్ లిస్ట్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

లేకపోవడంతో నేరుగా ధ్రువపత్రాల పరిశీలనకు 1:2కి బదులుగా నేరుగా 1:1 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచింది. దీంతో మెరిట్ లిస్టులోని అభ్యర్థులందరికీ ఉద్యోగాలు పక్కాగా రానున్నాయి. వీరందరికీ ఏప్రిల్ 16, 17, 19, 21 తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ పాత క్యాంపస్‌లో ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. ఈ ప్రక్రియకు ఏప్రిల్ 22వ తేదీని రిజర్వు డేగా ప్రకటించింది.ఆయా తేదీల్లో ఎవరైనా అభ్యర్థి ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకాకున్నా, ఎవరివైనా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావడంలో విఫలమైనా అలాంటి వారి కోసం ఏప్రిల్ 22న అవకాశం ఇస్తారు. వీరంతా ఆ రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30లలోపు పరిశీలన కేంద్రానికి చేరుకుని తమ సర్టిఫికెట్లను సమర్పించవల్సి ఉంటుంది. మెరిట్ జాబితాలోని అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేయాలని టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ ఇ నవీన్ నికొలస్ తెలిపారు. మెయిన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా పూర్తి జాబితాను వెబ్‌సైట్లో పొందుపరచినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు గురువారం (ఏప్రిల్ 10) నుంచి ధ్రువపత్రాల పరిశీలన కోసం అవసరమైన మెటీరియల్‌ను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను, వాటి రెండు సెట్ల జిరాక్సు ప్రతులను ఆయా తేదీల్లో తీసుకురావాలని, ఏప్రిల్ 22లోపు ధ్రువపత్రాలు తీసుకురాని వారికి మరో అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు గైర్హాజరైనా, అభ్యర్థిత్వం తిరస్కరణకు గురైనా, ఆప్షన్లను నమోదు చేయని వారి స్థానంలో తదుపరి మెరిట్ అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ ఇ నవీన్ నికొలస్ వివరించారు. కాగా మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ఈ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే.

## పల్లెలకు సాకేతికత..

మొదటిపేజీ తరువాయి..

చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు– చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ÷ఖఆ ప్రభుత్వం ఇ÷ూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పోలీసులకు కోరారు. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. సాయంత్రం షకీల్‌ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం



మొదటిపేజీ తరువాయి..

48 గంటల పాటు– ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు– ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు– వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040–2111–1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ– కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే భారీ వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడ్డాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. సంగారెడ్డి జిల్లాలో ఓ కళాశాల విద్యార్థి పిడుగుపాటు–కు మరణించాడు. కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన సంతోష్ కాలేజీకి వెళ్లి వస్తుండగా.. భారీ వర్షం పడటంతో చెట్టు– కిందకు వెళ్లాడు. చెట్టు– కింద ఉన్న సమయంలో పిడుగుపడి సంతోష్ మృతి చెందాడు. మరోవైపు నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఆములూరులో చిన్న రాములు అనే వ్యక్తి పిడుగుపాటు–కు మృతి చెందాడు.

# ఎట్టకేలకు భారత్‌కు తహవ్వుర్ రాణా

మొదటిపేజీ తరువాయి..

మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధంలో ఉంచారు. ఉగ్రదాడికి సంబంధించి ముంబయి పోలీసులు 2009లో వేసిన తొలి ఛార్జిషీటులో రాణా పేరు లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ 2011లో వేసిన ఛార్జిషీట్‌లో మాత్రం తొలిసారి అతడి పేరును పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కుట్రదారుల్లో రాణాను ఒకడిగా తెలిపిన ఎన్ఐఏ దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రవాణా పరంగా, ఆర్థికంగా ఎలా సాయం చేశాడనే వివరాలను స్పష్టంగా వెల్లడించింది. రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత్.. అతడిని అప్పగించాలని కోరుతూ అమెరికా ప్రభుత్వానికి 2019లో లేఖ రాసింది. అనంతరం అతడి అరెస్టు వారెంటును కోరుతూ 2020లో అభ్యర్థించగా కాలిఫోర్నియా కోర్టు అందుకు అనుమతించింది. అయితే, ఇప్పటికే ఒకేవిధమైన ఆరోపణలపై రెండుసార్లు ఎలా విచారిస్తారంటూ రాణా తరఫు న్యాయవాదులు వాదించారు. అయినప్పటికీ వారి వాదనను కోర్టు తోసిపుచ్చింది. అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ కూడా భారత్‌కు రాణాను అప్పగించేందుకు అంగీకరించారు.
భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఈ క్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు.. అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది. మోదీ అమెరికా పర్యటనకు ముందు రోజు ఫిబ్రవరి 11న ఇదే అంశంపై మాట్లాడిన విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. రాణాను భారత్‌కు అప్పగించే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆరోగ్య కారణాలను చూపుతూ అప్పగింతను నిలిపివేయాలని జిల్లా కోర్టులు సహా సుప్రీంను ఆశ్రయించినప్పటికీ అవి తిరస్కరణకు గురికావడంతో భారత్ విమానం ఎక్కడం అనివార్యమైంది. అయితే దీని వెనుక తన వాదనను బలంగా వినిపించి రాణాను అప్పగించేందుకు అమెరికా కోర్టును ఒప్పించడంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు రాణాను ఇండియాకు తీసుకురావడంతో ఆయనను మొదటిసారిగా ఇంటరాగేట్ చేయనున్న పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారి కూడా ఆయనే. ముంబై దాడుల సమయంలో కసబ్‌తో మొదటిగా తలపడింది కూడా ఆయనే కావడం విశేషం. అప్పట్లో ముంబై సెంట్రల్ ప్రాంతం అడిషనల్ పోలీసు కమిషనర్‌గా ఉన్న ఆయన...ఇప్పుడు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చీఫ్‌గా ఉన్నారు. ఆయనే సదానంద్ దాతే. 2008లో ముంబై సెంట్రల్ అదనపు పోలీసు కమిషనర్‌గా ఉన్న సదానంద్ దాతే వెంటనే అప్రమత్తమయ్యారు. ఇద్దరు ఉగ్రవాదులు ఆసుపత్రిలోకి చొరబడ్డారనే సమాచారం అందింది. అది మహిళలు, చిన్నారుల చికిత్సా కేంద్రం కావడంతో ఉగ్రవాదులు వారిని బందీలుగా పట్టుకుని ఉండొచ్చని గ్రహించిన దాతే వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ ఇద్దరు ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్ అని ఆ తర్వాత నిర్ధారణ అయింది. ఆసుపత్రి పైకప్పు నుంచి ఉగ్రవాదులు విచాక్షణారహితంగా కాల్పులకు దిగారు. దాతే ఎదురుకాల్పులు జరిపినప్పటికీ టార్గెట్ దూరంగా ఉడటం, పైనుంచి కాల్పులు కావడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. కసబ్ పైనుంచి విసిరిన గ్రెనేడ్ దాతేకి సరిగ్గా మూడడుగుల దూరంలో పడింది. దాతే టీమ్‌లోని సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ మోరే అక్కడికక్కడే మృతి చెందగా, దాతే, మరో ముగ్గురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ చికిత్సకు నిరాకరించిన దాతే ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ కొనసాగించారు. సరిగ్గా 40 నిమిషాల తర్వాత.. ఆసుపత్రిలోని ఆరవ అంతస్తు వరకూ దాతే చేరుకున్నారు. రూఫ్‌టాప్ చేరడానికి దారితీసే మెట్ల దగ్గర నుంచి ఉగ్రవాదులపై కాల్పులు జరిపారు. దీంతో ఉగ్రవాదులు మరో గ్రెనేడ్ విసిరారు. అది ఆయనకు సమీపంలోనే పేలడంతో కాళ్లు, ముఖానికీ తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. ఇదే అదనుగా భావించిన ఉగ్రవాదులు అక్కడి నుంచి పరారయ్యారు. దాతే సాహసానికి మారుపేరుగా డిపార్ట్‌మెంట్‌లో పేరు తెచ్చుకుని అంచెలంచెలుగా ఎన్ఐఏ చీఫ్ స్థాయికి ఎదిగారు. 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన ఒక గౌరవప్రదమైన కుటుంబంలో జన్మించారు. తొలినాళ్లలో పేపర్ బాయ్‌గా పనిచేయగా, ఆయన తల్లి పనిమనిషిగా పనిచేశారు. ఆ తర్వాత క్రమంలో ముంబై పోలీసు శాఖలో, సీబీఐలో, మహారాష్ట్ర ఏటీఎస్‌లో దాతే కీలక సేవలు అందించారు. ముంబై దాడుల సమయంలో ఆయన చూపించిన తెగువ, సాహసానికి గాను ధైర్యసాహసాలకు ఇచ్చే ప్రెసిడెంట్ గాలంటరీ మెడల్ అందుకున్నారు. ఏడాది క్రితమే ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్‌గా దాతే నియమితులయ్యారు. 17 ఏళ్ల క్రితం మృత్యువు అంచులవరకు వెళ్లిన ముంబై దాడుల కేసులో ప్రమేయం ఉన్న రాణాను ఇప్పుడు ప్రశ్నించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే, ఈ వ్యవహారానికి పాకిస్తాన్ దూరంగా ఉంది. కెనడాకు వెళ్లిన తర్వాత తన పౌరసత్వాన్ని పునరుద్ధరించు కోవడానికి రాణా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని, అంటే కెనడాకు వలస వెళ్లిన వారికి పాకిస్తాన్ ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని, రాణా కెనెడియన్ జాతీయుడిని స్పష్టంగా ఉందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ చెప్పినట్లు– పాకిస్తాన్ నివేదించింది. తహవ్వూర్ రాణా గత రెండు దశాబ్దాలుగా పాక్ పత్రాలను పునరుద్ధరించలేదని వెల్లడించారు.

**LOST OF PASSPORT**

I, **Gundu Shiva Leela** W/o. Gundu Shashi Kanth, R/o. 6-10-23/1, Vinayaknagar, Balanagar, Medchal District 500 042. This notice is hereby given to caution the general public that the above said has lost/ misplaced her original travel document, Passport bearing No. L8605783 issued at Hyderabad on 22nd April' 2014. A formal complaint pertaining to lost documents have been registered at Cyberabad Commissionerate Office. The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner and any transaction in respect of the above said lost document is void and shall not bind our client. If anyone found may handover the documents to the undermentioned.

**Mob: 99630 56155**

## క్షేత్ర పర్యటనలో పొలిటికల్ సైన్స్ విద్యార్థులు

- ఫీల్డ్ ట్రిప్ నిర్వహించిన కూనురాజుల సమ్మక్క
- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్వో జోష్న






**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు సమ్మక్క బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎమ్మార్వోని పౌరుల యొక్క హక్కులు విధుల కొరకు, చట్టాలు ఎన్నికల నిర్వహణ కొరకు వివిధ సందేహాలను ఎమ్మార్వోని అడిగి సమాధానాలు నేర్చుకోవడం జరిగింది ఈ యొక్క ఫీల్డ్ ట్రిప్ నిర్వహించడం వల్ల విద్యార్థులు తమ యొక్క జ్ఞానాన్ని ఆచరణలో ఎక్కువ అవగాహన చేసుకోవడం జరిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క అల్లం తిరుపతి విద్యార్థిని విద్యార్థులు ఎమ్మార్వో జోష్న, డిప్యూటీ తాసిల్దార్ కల్పన రెవెన్యూ నాయబ్ తాసిల్దార్ అధికారులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.

## ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జంపాడు అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని తాను శనివారం బుధవారం సంతలతో పాటు ఐబి కేంద్రంలో భిక్షటన చేస్తూ జీవనోపాధి పొందే వాడని ఇతనికి సంబంధించిన రక్తసంబంధికులు బంధువులు ఎవరైనా ఉంటే తాండూర్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించగలరని మృతి చెందిన వ్యక్తి శవం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచి ఉందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు వివరాలు తెలిసినవారు 8712656575 నంబర్ కు తెలియజేయాలని కోరారు.

## చలో బస్తీ బాట బూత్ స్థాయిలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి బూత్ అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్ కునిరాజుల అరవింద్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు బస్తి బాట పట్టారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయమును సందర్శించి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో శుభ్రం చేసిన అనంతరం హనుమాన్ మాల వేసుకున్న స్వాములకు అల్పాహారం చేసేందు పండ్లను స్వాములకు ఇవ్వడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడి బృందాన్ని, పిల్లలకి కొన్ని విషయాలు తెలియజేశారు, రేషన్ షాపుల వద్దకు వచ్చినటువంటి ప్రజలకు మోడీ ప్రభుత్వం గురించి రేషన్‌లో రాష్ట్రస్థాయి దేశస్థాయి గురించి కొత్త విషయాలను దార కళ్యాణి తెలియపరిచారు. ఈ బస్తీ చలో అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అధికార ప్రతినిధి చిలుమల శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అట్టడుగు వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు, శ్రావణ్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పులేటి స్రవంతి, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, అరుణ్ తోటపల్లి, ఓం సాయి గౌస్ షేక్ బాబా, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు : జిల్లా కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను మున్సిపల్ కార్పొరేషన్ డి.ఈ. మధుకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈలోగా విగ్రహ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు:జిల్లా కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** వేసవిలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, నస్పూర్లోని 23వ వార్డు, శ్రీరాంపూర్, ఆర్కె-6, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణ పనులను మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మత్తులు, పైప్లైన్ లీకేజీ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించాలని తెలిపారు. అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన సి.సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల మహాప్రస్థానంను సందర్శించి సౌకర్యాలు, కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను తక్షణమే పూర్తి చేసి, మహాప్రస్థానానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీరు, విద్యుత్, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పోషక పదార్థాలపై అవగాహన కల్పించేందుకు పోషణ్ అభియాన్

జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి) :** మహిళల కు పోషక విలువలు గల ఆహార పదార్థాలు పై అవ గాహన కల్పించేందుకు పోషన్ అభియాన్ కార్యక్ర మాలు ని ర్వ హిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. పోషక విలువలు గల ఆహారాన్ని తీ సుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని, ఆ పదార్థం పొంది మహిళలు ఆరోగ్యం గా ఉండటానికి వెయ్యి రోజుల పో షణ్ అభియాన్, పోషణ పక్షం 2025లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం నార్నూర్ మండలం నడ్డంగూడా గ్రామం మినీ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షోత్సవాలలో రక్తహీనత, హ్యాండ్ వాష్ టాపిక్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముం దు పోషణ పక్షం రోజుల కార్యక్రమంను కలేక్టర్ జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ ప్రతీ ఒక్క రికి సంపూర్ణ పోషకాహారం అం దించే దిశగా పోషణ పక్షం 2025 పోషన్ అభియాన్ కార్యక్ర మాన్ని ఏప్రిల్ 08 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అంగన్వాడి చిన్నారులు భోజనం చేసే సమ యంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో అవగాహనకల్పిం చారు. అలాగే రక్తహీనతతో బాధపడకుండా సరైన పౌష్టికాహా తం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చేబాలామృతం, పౌష్టికాహారం, మధ్యహ్నం భోజనంతో పాటు కోడిగుడ్డును ఐరన్ ఫోలిక్ మాత్రలను తప్పని సరిగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, విద్యార్థులు తీసుకోవా లని , రక్తహీనత నుండిబయట పడాలని అన్నారు. నార్మల్ డె లివరీ అయ్యేలాగా వైద్య సి బ్బంది అవగాహన కల్పించాల ని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్ర సవాలు జరగాలని అన్నారు. పోషణ్ సాంకేతికత సంప్రదా యాల సమ్మేళనంతో పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించే ల క్ష్యంతో పోషణ లోపం ఏ ఊరి లో కనిపించకుండా చేసి, సరైన పో షణతో ఆరోగ్య తెలంగాణ గా తీర్చి దిద్దేలా అందరూ సమి ష్టిగా కృషి చేయాలనిఅన్నారు. అంగన్ వాడి, సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్- మామ్ పిల్లలను గుర్తించి వా రికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల, న్యూట్రిషన్ ఫుడ్‌పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను అనీమియా ముక్తగా తీర్చిదిద్దేలా ప్రతి జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అని మియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లోఆరో గ్యకరమైన జీవనశైలిని అందిం చేలా యోగా, వ్యాయామం వంటి కార్యక్రమాలు చేపట్టాల ని అన్నారు. ఏప్రిల్ 14 న ని ర్వహించే వి ఎచ్ ఎస్ ఎన్ డిని విజయవంతంగా నిర్వహించా లని అన్నారు. ఈ కార్యక్రమం లో డిడబ్ల్యూవో ఫ్యాక్, మిల్కా, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎం పి ఓ, అంగన్వాడి టీచర్లు, సంబం ధిత అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
- ట్రాఫిక్ సిబ్బందికి ఎండ తీవ్రతకు కంటి అద్దాలు అందజేసిన జిల్లా ఎస్పీ
- పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై సమీక్ష సమావేశం
- విధులు నిర్వర్తించే క్రమంలో బాడీ ఆన్ కెమెరాలను ధరించాలి
- డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనదారులు నిబంధనలకు అ తిక్రమించిన కేసులు నమోదు చేయాలి







**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమ స్యలు తలెత్తకుండా తగు జా గ్రత్తలు, చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. గురువారం స్థా నిక పోలీసు ముఖ్య కార్యాల యంలో ట్రాఫిక్ సిబ్బందితో జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మా ట్లాడుతూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుం డా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందు లు లేకుండా చూడాలని తెలి యజేశారు. విధులు నిర్వర్తించే క్రమంలో బాడీ ఆన్ కెమెరాల ను ధరించి డ్రంక్ అండ్ డ్రైవ్ టె స్టులు నిర్వహించాలని సూ చించారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది మం డు టెండలో విధులు నిర్వర్తిస్తు న్న కారణంగా వారికి ఎండ తీ వ్రతను తట్టుకునేలా మంచి నాణ్యత తో కూడిన బ్రాండెడ్ కంటి అద్దాలను అందజేశారు. సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎండలో కళ్ళుకు రక్షణగా ఈ కంటి అద్దాలు ఉ ప యోగపడతాయని తెలిపా రు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో వి ధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి ఈ అద్దాలను అందజేయాలని సూచించారు. ఈ కంటి అద్దాలు అతి నీలలో హిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురి కా కుండా కాపాడుతాయని తెలి పారు. ఈ అద్దాలను సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగ ప రచుకోవాలని, వీటివల్ల దుమ్ము, దూళి పడి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వి ధులను నిర్వర్తించాలని సూ చించారు. ట్రాఫిక్ విధులుని ర్వర్తించే క్రమంలో ప్రజలు దు రుసుగా ప్రవర్తించిన ఎడల వా రిపై చట్టపరమైన చర్యలు తీ సుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్ఐ మహేందర్ రెడ్డి, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194, మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్క్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని, రైతులు నిబంధల మేరకు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్‌లో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెక్పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో తనిఖీలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన లో నూతన రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను గురువారం తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ మరియు ఎంపీడీవో శ్రీనివాస్ మండల గ్రామ పంచాయతీ అధికారి, మండల గిర్ధవర్ ఎజాదుద్దీన్ పాల్గొనడం జరిగినది.



## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి -డివైఎఫ్ఐ



**వాంకిడి, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మహనీయుల మాసం అయిన ఏప్రిల్ నెలలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుర్గం దిన్కర్ గృహ ప్రవేశం చెయ్యడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఎన్నో ప్రజా పోరాటాలు చేసి బహుజనుల అభ్యున్నతికి పాటుపడాలని భారత ప్రజాతంత్ర జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు గెడం టీకానందు, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, శ్రీకాంత్, శ్రావణి, జాడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ హాయంలో దేశం అగ్రగామి

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రా మారావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాయంలో దేశం ప్రపంచంలో నే అగ్రగామిగా నిలిచిందని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రా మారావ్ పటేల్ అన్నారు. గు రువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని బైంసా మండల బిజెపి క్రియాశీ ల సభ్యులతో సమావేశాన్ని ఏ ర్పాటు చేసిన సందర్భంగా కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 370 ఆర్టి కల్, వక్ బోర్డు సవరణ చట్టం, సి.ఎ.ఎ.ఎన్.ఆర్.సి. తో పాటు పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచంలోనే అభివృద్ధిలో దేశం ఐదవ స్థానా నికి వచ్చిందంటే అది మోది ఘనతేనన్నారు. స్వాతంత్ర ది నోత్సవ శతాబ్ది ఉత్సవాలు 20 47 వరకు ప్రపంచాన్ని విశ్వ గు రువుగా భారత్ నిలిచేలా ముం దుకు సాగుతామన్నారు. బిజె పి కార్యకర్తలు గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ముం దుకు తీసుకెళ్లాలన్నారు. కొన్ని దుష్టశక్తులు రాజ్యాంగం మారుస్తారంటూ బిజెపి పై విమర్శ లు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగానికి కట్టుబడి బిజెపి ఉంటుందని, అంబేద్కర్ జ యంతి వరకు ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల సాధనే బిజెపి ధ్యే యమన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షురా లు సిరం సుష్మారెడ్డి, లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు సా యన్న, మాజీ ఆత్మ చైర్మన్ ర వీందర్ రావ్, మాజీ పి. ఎ. సి. ఎస్. చైర్మన్ డి. శ్రీనివాస్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ భైంసా మం డల ప్రోగ్రాం కన్వీనర్ సాయి నాథ్, నాయకులు సుభాష్, బాలాజీ పటేల్, దేవిదాస్, భో జరాం పటేల్, పోల్కంసాయి నాథ్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరేస్ట్, గంజాయి స్వాధీనం



**ఇచ్చోడ రూరల్ ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి) :** గుట్టు చప్పుడు కాకుండా ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్న ట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి ఆ వ్యక్తిని అరేస్ట్ చేసి ఆయన వద్ద నుండి గంజాయి స్వాధీ నం చేసుకున్నట్లు ఇచ్చోడ ఎ క్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జుల్ఫే కర్ అహ్మద్ తెలిపారు. గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో దేవుల తండ (రోల్ మామడ) గ్రామం లో ఒక వ్యక్తి గంజాయి అమ్ము తున్నట్టు కచ్చితమైన సమాచారం మేరకు ఎక్సైజ్ ఇన్ స్పె క్టర్ జుల్ఫికర్ అహ్మద్, వారి సిబ్బంది దేవులతండా లో తని ఖీలు నిర్వహిస్తుండగా జత్వ మాన్ సింగ్ అనే వ్యక్తి ఇంటి ముందర సుమారు 325 గ్రా ముల డ్రై గంజాయి లభించింది.

జత్వ మాన్ సింగ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తర లించి నట్టు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మిన, కలిగి ఉన్న, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.

## లక్ష్మణ చాంద ఎస్సైగా రెహమాన్ మాలిక్




**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** మండల ఎస్సైగా రెహమాన్ మాలిక్ గురువారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఎస్సై సుమలత త నిర్మల్ లోని భరోసా కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో బైంసా రూరల్ ఎస్సైగా పనిచేసిన రెహమాన్ మాలిక్ లక్ష్మణ చాంద ఎస్సైగా నేడు పదవి బాధ్యతలను తీసుకున్నారు.

## నెరవేరనున్న 35ఏళ్ల కల..
## పాతకోటలో తీరనున్న విద్యుత్‌లో ఓల్టేజీ సమస్య



వనపర్తి టౌన్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణంలోని 16 వ వార్డు పాతకోట కాలనీలో గత 35 ఏళ్లుగా విద్యుత్తు లో వోల్టేజ్ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు ఆవుల రాజేష్ స్థానిక ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మెఘారెడ్డి వెంటనే కాలనీలోని లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని విద్యుత్తు అధికారులను ఆదేశించారు.దీంతో విద్యుత్తు ఏఈ రాజేష్ గౌడ్ కాలనీని సందర్శించి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది బుధవారం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు,విద్యుత్ వైర్లకు మరమ్మతులు తదితర పనులను నిర్వహించారు.గత 35 ఏళ్లుగా లో వోల్టేజి సమస్యతో బాధపడుతున్న ఏ నాయకుడు, కౌన్సిలర్లు పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజేష్ ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి, విద్యుత్తు ఏఈ రాజేష్ గౌడ్, లైన్మెన్ సీతారాములు, సిబ్బందికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

– అర్హులకు జాబ్ కార్డు మంజూరు చేస్తాం – ప్రతి కూలికి పని కల్పిస్తాం
– ఎంపీడీఓ కోటేశ్వర్





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధి పథకాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడంతో ఉపాధి హామీ నిరుపేద కుటుంబాలకు వరంల మారింది.నాగర్ కర్నూల్ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వేసవికాలం కొన సాగుతుండడం తో గ్రామాల్లో వ్యవసాయ పనులు అంతగా లేకపోవడంతో కూలీలు ఉపాధి హామీ పనుల వైపు పరుగులు తీస్తున్నారు.ఇటీవలే ప్రభుత్వం దినసరి కూలీలు రేటు పెంచడంతో కూలీలు ఉపాధి హామీపై శ్రద్ధ చూపుతు పెద్ద మొత్తంలో ఉపాధి హామీ పనులకు వెళు న్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యసాధనకు అధికారులు చర్యలు చేపడుతూ ఇందుకోసం గ్రామాల్లో తిరుగుతూ కూలీలకు అవగాహన కల్పిస్తూ,అధిక సంఖ్యలో కూలీలు ఉపాది హామీ పనులకు వచ్చే విధంగా అధికారులు కృషి చేస్తున్నారు.మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కింద ప్రధానంగా గ్రామీణ రహదారులు,నీటి కుంటలు,సిసి రోడ్లకు,కుంటలు–చెరువులకు వెళ్లే పాటు కాలువల మరమ్మత్తులకు, చెక్ డ్యాముల నిర్మాణాలు, పాంపాండ్, ఇంకుడు గుంతల పనులు చేపడుతున్నారు.–అర్హులకు జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పిస్తాం– ఎంపీడీవో కోటేశ్వర్ అర్హులై జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి వందరోజుల ఉపాధి కల్పిస్తామని,గ్రామపంచాయతీ కార్యదర్శి ల వద్దకు పనికి వచ్చే కూలీలు తమ పేర్లు,గ్రూప్ పేర్లను నమోదు చేసుకోవాలని ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పనులు ముమ్మరం కావడంతో కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పనులు చేసేటప్పుడు కూలీలు జాగ్రత్తలు పాటించాలని నాగర్ కర్ కర్నూల్ ఎంపీడీవో కోటేశ్వర్ తెలిపారు.సాఫ్ట్ వేర్ అప్డేట్ తర్వాత కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తామని అర్హులకు కార్డులు మంజూరుచేసి అడిగిన ప్రతి కూలీకి పని కల్పిస్తామని,ప్రస్తుతం కూలీలకు భత్యం పెరిగినందుల కూలీలు అధిక సంఖ్యలో అవకాశంఉందని ఎంపీడీవో తెలిపారు.

## ఈ నెల16న, ఉచిత కంటి శిబిరం



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 16 బుధవారం ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొ్ట్ర బాలాజీ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార మహబూబ్ నగర్ లోని ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## ప్రమాద ప్రదేశం వరకు కన్వేయర్ బెల్టు పొడిగింపు

– కొనసాగుతున్న సహాయక చర్యలు – టర్నల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామంలో గల ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఎస్ఎల్బిసి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎన్ఎల్బీసీ,సొరంగ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా కృషి చేస్తు,సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు.సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద స్థలం వరకు కన్వేయర్ బెల్టు ను పొడిగిస్తూ తద్వారా ప్రమాద ప్రదేశంలోని మట్టిని తవ్వే ప్రక్రియ మరింత వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల నిర్విరామంగా ఐదు ఎస్కవేటర్ ల తో మట్టి తవ్వకాలు,చేపడుతూ సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ భాగాలను టన్నెల్ బయటికి తరలిస్తు,నిరంతర ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.సహాయక బృందాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సామాగ్రిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సహాయక సిబ్బందికి అవసరమైన అన్ని వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు ప్రతిరోజు సమీక్షలో పాల్గొంటూ చేయవలసిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ సహాయక చర్యలచర్యలు వేగవంతం చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో,ఆర్మీ అధికారులు,జేపీ కంపెనీ ప్రతినిధులు,ఎన్.డి.ఆర్. ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,.సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు,హైడ్రా అధికారి,దక్షిణ మధ్య రైల్వే అధికారి,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



నగర్ కర్నూల్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో విశ్వావాసు సంవత్సర చైత్ర పౌర్ణమి సందర్భంగా ఈనెల 12న (శనివారం) ఉదయం ఉ:10.30 గంటలకు సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.శనివారం చైత్ర మాస పౌర్ణమి కావడంతో శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నామని, ాల్గొన్న భక్తులందరికీ గోత్ర నామాలతో సంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు.అన్న ప్రసాద కమిటీ వారిచే ఉచితంగా సామూహిక భోజనాలు మధ్యాహ్నం ఒంటి గంటకు ఉన్నట్లు తెలిపారు. నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు, సత్యసాయి సేవాసమితి, రామాలయ భజన మండలి,శ్రీరామ యూత్, రామాలయ మహిళా సభ్యులచే ప్రత్యేకంగా సామూహిక భజనలు ఉంటాయిని వ్రతాలలో భక్తులు,మహిళలు ధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని వివరాలకు 9440981253, 9440075238, 9492992056 లలో సంప్రదించాలన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ బాధవత్ సంతోష్





నగర్ కర్నూల్ – ఏప్రిల్ 10ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ గోదాంలో భద్ర పర్చిన ఈ.వీ.ఎం గోడౌన్ ను సందర్శించారు.సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సందర్శించి,ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను,ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు.కలెక్టర్ వెంట గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు,రవి కుమార్ లు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వ రిజిస్టర్ నిర్వహించాలి

– ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి టౌన్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారు నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. నల్లచెరువు ట్యాంక్బండ్ సందర్శన నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ దగ్గర సీసీ కెమెరాలు అమర్చాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ జిమ్ మీదుగా వెళ్ళిన విద్యుత్తు లైను పక్కకు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా చుట్టూ ఫెన్సింగ్ తో పాటు, విద్యుత్ స్తంభాలకు లైట్లు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎస్సీ, బిసి బాలికల వసతి గృహాల సందర్శన జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ సందర్శించారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రిమెట్రిక్ హాస్టల్ ను కూడా సందర్శించి భవనంలో విద్యార్థుల వసతి సామర్థ్యంపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ డిఈకి సూచించారు. అనంతరం కేటీఆర్ నగర్ లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి మరమ్మతులు చేయడానికి అవకాశం ఉందా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, బసవన్న గడ్డలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు వసతి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 10: నారాయణపేట నియోజకవర్గం పరిధిలోని కోయిల్ కొండ మండలం ఖాజీపూర్ గ్రామంలో (ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్)సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.సంస్థ యొక్క(ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్)ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శాంసన్, డాక్టర్ బ్లేసి,గ్రామాలలో ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబలకు చెందిన జోగిని,దళిత, ఒంటరి మహిళలకు సిజినల్,దీర్ఘకాలిక వ్యాధుల గురించి పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది.అదేవిధంగా వారికి రక్తహీనత ఉన్న వారికి సిరప్ లు ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మొత్తం 100కి పైన మంది జోగిని మహిళలు, దళిత మహిళా లు పాల్గొన్నారు.గ్రామంలో (ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్)సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ,మండల కో ఆర్డినేటర్లు కృష్ణ, ఈశ్వప్పా పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య,(ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్)ఫార్మసీస్ట్ వెన్నెల, పద్మ,%ాావీ×ఖీ% హెల్త్ వర్కర్స్ నాగమణి, పద్మ, లాలమ్మా, స్వాతి, శారదమ్మా, అంజమ్మ, మహిళలు, ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి: జ్యోతిరావుఫూలే

నేడే జ్యోతిరావుపూలే జయంతి..



నర్వ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :- జ్యోతిబాపూలే అని పిలవబడ జ్యోతిరావుపూలే 1827 సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన తండ్రి కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించేవారు. అనంతరంపూలల వ్యాపారం చేసి డబ్బు సంపాదించడం వల్ల వారి ఇంటి పేరుపూలే గా మార్పు చెందింది. చిన్న వయస్సు నుంచేజ్యోతిరావుపూలేకు పుస్తక పఠనం అంటే ఆసక్తి ఎక్కువ.పూలే బాల్యంలోనే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారు.13 ఏళ్ల వయస్సులో జ్యోతిరావు పూలేకు 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది.పూలే 1848 ఆగస్టు నెలలో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను స్థాపించారు. పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడంతో బోధించటానికి ఉపాధ్యాయులు ఎవరూ ముందుకు రాలేదు. చివరకుపూలే అతని భార్య సావిత్రి పిల్లలకు పాఠాలు బోధించారు.పూలే ఆ కాలంలో వితంతు పునర్వివాహాల గురించి



ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చారు. పూలే కులం పేరుతో తరత రాలుగా అణచి వేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. కుల వివక్షకు వ్యతి రేకంగా ఎన్నో పోరాటాలు చేశారు. భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు.పూలే 1853 లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. ం1873 సెప్టెంబరు 24న , ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు.పూలే లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో కీలక వ్యక్తిగా వ్యవహరించారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్తజ్యోతిరావ్‌పూలే. సమాజం కోసం ఎన్నో మంచి పనులు చేసినజ్యోతిరావ్ పూలే 1890 నవంబర్ 28వ తేదీన తుది శ్వాస విడిచారు.

## పంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలి


- పంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం అందించాలి
- ఎంపీడీవో కార్యాలయంతో బైఠాయించి ధర్నా నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికులు
- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**రఘునాథపల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** రఘునాథపల్లి మండలం లోని మేకల గట్టు గ్రామపంచాయతీలో స్తంభాలకు వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ గురై ప్రమాదకర పరిస్థితులలో వైద్య చికిత్స చేయించుకుంటున్న వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ధర్నా వద్దకు వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందించి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఎంపీడీవో కార్యాలయాన్ని వదిలిపెట్టి పోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా మల్టీ అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోవాల్సిన మల్టీపర్పస్ వర్కర్ విధానం గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలకు చెలగాటంగా మారిందని తీవ్రంగా మండిపడ్డారు. కారోబార్గా పనిచేస్తున్న వేల్పుల నాగరాజును మల్టీ పర్పస్ వర్కర్ కాబట్టి పంచాయతీ కార్యదర్శి చెప్పిన ఏ పని అయినా చేయాలని ఒత్తిడి చేయడంతో గ్రామంలో స్తంభం వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తీవ్రంగా గాయపడ్డాడని దీనికి సంబంధిత అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు ప్రమాదానికి గురైతే కార్మికుడిదే తప్పని వైద్య ఖర్చులు వారి కుటుంబమే పెట్టుకోవాలని ప్రభుత్వం ఇవ్వదని అత్యంత నీచంగా నిర్లక్ష్యంగా సంబంధిత డిపార్ట్మెంట్ నుండి మాట్లాడడం ఇది మంచి పద్ధతి కాదని సిఐటియుగా సహించమని హెచ్చరించారు. పర్మినెంట్ వారికే అన్ని వర్తిస్తాయి వీళ్ళు పర్మినెంట్ కాదని చెప్పేసి గ్రామపంచాయతీ కార్మికులను చులకనగా చూడడం తగదన్నారు. వేల్పుల నాగరాజు కార్పోరేట్ ఆసుపత్రిలో తనను బతికించడం కోసం తమ కుటుంబం నిరుపేదలైనప్పటికీ తోచిన మేరకు అప్పులు చేసి వైద్యం చేయించుతుందని వారికి పూర్తిస్థాయిలో వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా పంచాయతీరాజ్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన పంచాయతీ కార్మికులు ప్రమాదం గురైతే మాకెందుకులే అనే పద్ధతుల్లో వారి ధోరణి కనబడుతుందని ఈ పద్ధతి అధికారులలో ఉండకూడదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పంచాయతీ కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని వారిని ప్రమాద బీమా ఎక్స్గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాగరాజు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఉమ్మగొని రాజేష్ వ్యవసాయ కారణంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు రాపోలు రాజ్ కుమార్, బి. సత్య నారాయణ, కొయ్యడ బిక్షపతి, నల్లా రాజన్న, ఎండీ అజ్మత్, షారోన్, ప్రభాకర్, నీలం మధు,యాదలక్ష్మి, రేణుక అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

- నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 10 నియోజకవర్గ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యమని దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ల తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మండలానికి సంబందించిన 77మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 77లక్షల 08వేల 932రూపాయల విలువ గల చెక్కులను అలాగే 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 99వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 88లక్షల 07వేల 932రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీతో పాటు అన్ని వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి 6వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. 60వేల నుండి 4లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులలో గాని, అమలు చేసే సంక్షేమ పథకాలలో కానీ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాని దీనికి అధికారులు సహకరించాలని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు నియోజకవర్గంలో అవినీతికి తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, ఆర్డివో వెంకన్న, ఇతర అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం రోజున కాటారం మండలం, కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాడే మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసుమకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని, అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. బియ్యం తూకా వేసి లబ్ధిదారులకు అందచేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివి..

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**ఆత్మకూరు, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన చెక్కుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. 44 మంది లబ్ధి దారులకు 44 లక్షల 5104 విలువ గల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు మరియు 47 మంది లబ్ధిదారులకు 12 లక్షల 44500 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని, ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీరం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, నాయకులు పరికిరాల వాసు, బోరిగం స్వామి, కక్కెర్ల రాజు, రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు భయ్య రాజు, కంచ రవి కుమార్, ధర్మేందర్, ఉడుత రాజేందర్, తనుగుల సందీప్, బూర రాజేందర్, ఉడుత మహేందర్, మొహమ్మద్ బాబూమియా, మొహమ్మద్ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతానికి సమన్వయంతో పనిచేయండి


- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
- జాబ్ మేళా ఏర్పాట్లను బల్దియా కమిషనర్తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన
- అధికారులు వాలంటీర్స్తో ఏర్పాట్లపై దిశా నిర్దేశం







**వరంగల్ తూర్పు 10 ఏప్రిల్ 2025 ప్రజాజ్యోతి :** జాబ్ మేళా విజయవంతానికి వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అభిప్రాయపడ్డారు. నేడు శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్తాయి లో పర్యటించి జాబ్ మేళాను విజయవంతం చేయడం పై వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు 10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాల్సి ఉందని ఇందుకోసం ఫైర్ సేఫ్టీకి, ఫస్ట్ ఎయిడ్, ఫుడ్ స్టాల్ ఏర్పాట్లతో పాటు మాతృమూర్తుల సౌకర్యార్థం ఫీడింగ్ రూముతో పాటు వయోవృద్ధులకు విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని, బ్యాంక్ లింకేజీ రాజీవ్ యువ వికాసం సంబంధిత కేంద్రం ఐ సి డి ఎస్ వారికి సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్కు స్టాళ్లను అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్ లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. డ్యూటీ నిర్వహించేవారికి, వాలంటీర్లకు, జాబ్ మేళా లకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక పాస్లు అందించాలని బందోబస్తు, పార్కింగ్ తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడడం, టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) కు చెందిన 15 మంది హెచ్ ఆర్ లు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సరైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఎంసికి చెందిన ఉన్నతాధికా రులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని ఆహారపు ఏర్పాట్లు మంచి నీటి వసతి నీడ ఉండేలా ఏర్పాట్ల ను పర్యవేక్షించి జాబ్ మేళా ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఎల్డిఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా గంట రవికుమార్ జన్మదిన వేడుకలు





**వరంగల్ తూర్పు ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి జన్మదినం సందర్భంగా %స్త్రప్త్రచ% యువసేన ఆధ్వర్యంలో గంట రవికుమార్ ఫౌండేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ ఫౌండేషన్ ద్వారా శివనగర్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మన ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద %ఖస్త్రఖ% హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా సుమారు 100 మంది అభిమానులు, కార్యకర్తలు, యువత రక్తదానం చేసారు. అలాగే రంగశాయిపేట గవిచర్ల క్రాస్ వద్ద గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని గంట రవికుమార్ ప్రారంభించారు. అదేవిదంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రజల దాహర్తిని తీర్చడం కోసం పలు చలివేంద్రాలను ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే ఈ ఫౌండేషన్ ద్వారా ఏదైతే పేద, మధ్యతరగతి వర్గాలలో వున్నా విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్స్ ఏర్పాటు చేయడం.

పర్యావరణన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు ఒక మంచి వాతావరణాన్ని కాపాడాలనే నినాదంతో ముందుకు కార్యక్రమాలు అదేవిధంగా ఈరోజు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో యువత డిగ్రీలు కంప్లీట్ చేసిన విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా స్కిల్ ట్రైనింగ్ ఇప్పించడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. వృద్ధులకు మరియు పేదవారికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, పేద ప్రజలకు చట్టలపై అవగాహనలేక ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఫౌండేషన్ ద్వారా పేదవారి తరుపున న్యాయపోరాటం చేయడం జరుగుతుంది. అలాగే రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లీచడం కోసం వారు వారి భూమిలో ఏ ఏ పంటలను వేస్తె ఆర్థికంగా లాభాలు తెస్తాయనే విషయాలపై శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుంది. భవిష్యత్తులో ఈ సమాజానికి అవసరమయ్యే కార్యక్రమాలు ఫౌండేషన్ సభ్యులు చేయాలని, చేస్తారని నేను కూడా ఆ ఫౌండేషన్ లో ఒక సభ్యునిగా ఉన్నందుకు గర్విస్తూ పేదవారికి ఎక్కడ ఏ సమస్య వచ్చిన పరిష్కారం కోసం ఈ ఫౌండేషన్ పనిచేస్తుందని అదేవిదంగా ఎవరికైనా సమస్య ఉందని తెలిస్తే గంట రవికుమార్ ఫౌండేషన్ వారికి తెలియజేయాలని కోరారు. అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుడిగా రవికుమార్ వరంగల్ ప్రజల హృదయాల్లో స్థానాన్ని సంపాదించారని, కొన్ని వేల మందికి నైపుణ్య శిక్షణను అందించిన విద్యావేత్తగా, అత్యున్నత ప్రమాణాలతో విద్యను బోధించే పాఠశాల నిర్వాహకునిగా రవికుమార్ గారు ఈ వరంగల్ ప్రజలకు సుపరిచయమే, వరంగల్ ఆధ్యాత్మిక రంగానికి వారు అందించే చేయూత మరియు నిర్వహించే కార్యక్రమాలు ఈ జిల్లా ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించాయి. మరియు చాలామందిని తట్టిలేపాయి, అప్పుడే ఎదుగుతున్న ఈ తెలుగు రాష్టాలలోని విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు కంప్యూటర్ రంగంలో విద్యను, శిక్షణను, నైపుణ్యం ను అందించిన సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ ను వారు నిర్వహించడం మన వరంగల్ ప్రజలకు గర్వకారణం, సత్యం కంప్యూటర్ ఒక సంస్థ గానే కాకుండా ఒక బ్రాండ్ గా సుమారు ఎనిమిది రాష్టాలలో విస్తరించడం వెనుక రవికుమార్ శ్రమ, కృషి ప్రతీ ఒక్కరు అభినందిచదగినది, తరువాత వారు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై బీజేపీ లో చేరడం జరిగింది, నరేంద్ర మోడీ వీరాభిమానిగా పార్టీ ఎదుగగుదలకోసం నిరంతరం శ్రమించి పార్టీ రాష్ట్ర నాయకత్వం చే శభాష్ అనిపించుకొని జిల్లా అధ్యక్షులుగా నియమించబడ్డారు, వరంగల్ ను పట్టి పీడిస్తున్న ప్రతీ సమస్యపైన పోరాటం చేస్తున్నారు, వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం అనే పేరు మీద రవికుమార్ గారు చేస్తున్న ఉద్యమాలు వరంగల్ రాజకీయాల్లో సంచలనం స్టష్టిస్తున్నాయి, వరంగల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే రవికుమార్ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొడుతున్నారు,వరంగల్ బస్టాండ్ నిర్మాణం పై, ఎంజీఎం సమస్యలపై, వరంగల్ నగరం లో పెరుగుతున్న మతోన్మాద తీవ్రవాదం పై వారు చేస్తున్న వరుస ఉద్యమాలు వరంగల్ ప్రజలల్లో అత్యంత చైతన్యాన్ని కలిగిస్తున్నాయి, ఇటువంటి భావాలు, పోరాట పటిమ ఉన్న యువ నాయకుడు ఈ జిల్లా కు దొరకడం మా అదృష్టం అని ఈ సందర్బంగా జిల్లా ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున శ్రీ గంట రవికుమార్ జన్మదిన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతీ ఒక్కరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని గంట రవికుమార్ ని ఆశీర్వదించడం జరిగింది.

## ఏకశిల ప్రైమ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..




**దామెర, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో యూకేజి విద్యార్థుల "గ్రాడ్యుయేషన్ డే " ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులను అభినందించారు. పిల్లలు యూకేజి పూర్తి చేసుకొని ఒకటవ తరగతి ప్రమోట్ అవుతున్న సందర్బంగా వివిధ వేషధారణలతో, ఆట పాటలతో, అందరిని అలరింపజేశారు. పిల్లలు వారి వారి ప్రతిభతో ఏర్పాటు చేసిన పద ప్రయోగాలు, చిత్రాలు వంటివి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నతనము నుండే విద్య పట్ల, సమాజం పట్ల, పిల్లలు మంచి అవగాహనకు వచ్చేటట్లు చేయడం ప్రదానం అన్నారు. పాల బుగ్గలతో మెరిసి పోతున్న ఈ పిల్లలు రేపటి రోజున గొప్ప స్థాయికి వస్తారని వారిని, తీర్చి దిద్దడంలో తల్లి దండ్రులు ప్రైమరీ టీచర్లు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్ స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్ , ప్రీ ప్రైమరీ టీచర్స్ జరీనా, జోత్న్స, సుమాంజలి, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం..

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**దామెర, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** అరులైన ప్రతి పేద వారికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. గురువారం దామెర



మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద 21 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 21 లక్షల 2436 వేల విలువగల చెక్కులను మరియు 32 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8 లక్షల 555 వేల విలువ గల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏక కాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా ఎంపీ కావ్య జన్మదిన వేడుకలు



**స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 10 నియోజకవర్గ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదినము సందర్భంగా మా ఇల్లు ప్రజా ఆదరణ ఆశ్రమంలో పోశాల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఆశ్రమం లోని పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఎంపీ కడియం కావ్య ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని వారికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రంలోనే ఉత్తమమైన ఎంపీగా మంచి పేరొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ పోశాల కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రభాకర్ నేరటి. మాజీ వార్డ్ నెంబర్ ఆరెల్లి అశోక్, గుర్రం హరినాథ్, శ్రీనివాస్ చింత యాదగిరి పాల్గొన్నారు.

## బిటి రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ - మెరుగు రమేష్
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ, ఎస్సై



**ఐనవోలు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంతిని గ్రామంలో గతం లో ఆర్ అండ్ బి రోడ్డుగా ఉన్న బాటను ఆక్రమించి రోడ్డుకు అడ్డంగా మట్టి పోయించి పంట పొలాలు చెల్కల కాడికి పోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పంతిని గ్రామస్తులు, పక్కన నూతనంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న మెరుగు రమేష్ ఆరోపించారు. గత 20 రోజుల క్రితం ఫంక్షన్ హాల్ నూతన నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో పంతిని గ్రామానికి చెందిన ఓ భూస్వామి అక్కడ పనిచేస్తున్న కూలీలను మేస్త్రీలను అక్కడున్న వాచ్మెన్ ను అతని భార్యను బెదిరిస్తూ అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని మెరుగు రమేష్ ఆరోపించారు. గతంలో ఇట్టి విషయమై సమాచారం కోసం వెళ్లిన పాత్రికేయులపై దాడి చేసి, వారి వాహనాలను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయంపై మెరుగు రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేసిన స్థానిక పోలీసులు దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు అయినవోలు పోలీసులు తెలిపారు. ఇందులోభాగంగానే గురువారం పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్, ఐనవోలు ఎస్సై సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను విచారణ చేశారు. విచారణ అనంతరం దోషులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని అతిక్రమిస్తే ఎవరైనా కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

## దాయం విక్రమ్ రెడ్డి సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్
### విక్రమ్ రెడ్డికి నివాళులర్పించిన గాదరి

తుంగతుర్తి, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):
వెంపటి గ్రామ భివృద్ధికి, ఈ ప్రాంత ప్రజల కోసం దాయం విక్రమ్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఇటీవల మరణించిన



తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి కుటుంబాన్నీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, రాష్ట్ర నాయకులు యుగంధర్ రావు తో కలిసి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. వెంపటి గ్రామంలో నూతన ఎస్సీ కాలనీ ఏర్పాటుతోపాటు గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన మరణం మీ గ్రామానికి తీరని లోటని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ బోయిన హరీష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గోపాల్ రెడ్డి,తునికి సాయిలు, గాజుల యాదగిరి, దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, తునికి లక్ష్మమ్మ, మల్యాల రాములు,గోపగాని రమేష్, వీరోజీ,జెక్కి సతీష్, రచ్చ నవీన్,అంబేద్కర్, తూము బిక్షం, తప్పట్ల ఎల్లయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విక్రమ్ రెడ్డికి నివాళులర్పించారు.

## గుంటిపల్లిలో చలివేంద్రం ప్రారంభం

నిడమనూరు,ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):
నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ,నిడమనూరు ఎంపీడీవో రమేష్ లు కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ ఆయకట్టు పరిధిలో రైతులు నిత్యం పనులు చేస్తునే ఉంటారు.. వేసవికాలం వచ్చిందంటే ప్రజలు త్రాగు నీటి సరఫరా పూర్తి స్థాయిలో లేకుండా ఉండడం లేదని






ఆలోచనతోనే గుంటిపల్లి గ్రామస్థులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో గుంటిపల్లి గ్రామానికి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వస్తుపోతుంటారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు .గుంటిపల్లి ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు నర్సింగ్ విజయ్ , గ్రామ సెక్రెటరీ అశోక్ , గ్రామ పార్టీ అధ్యక్షుడురూపని కృష్ణయ్య , శిరీషాల యాదగిరి ,మొహమ్మద్ జానీ పాషా ,కర్ణాకర్ రెడ్డి ,మల్లేష్, పద్మనాభం, డీలర్ సైదాచారి , గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :
సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన మేరెడ్డి రామాంజిరెడ్డికి సీఎంఆర్ఎఫ్ పథకంలో ద్వారా మంజూరైన చెక్కును కాంగ్రెస్ నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా చెక్కను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



పేద ప్రజల వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండడానికి సీఎంఆర్ఎఫ్ పథకం ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గుంటిపల్లి మేరెడ్డి రామాంజిరెడ్డి రూ.60వేలు చెక్ ను లబ్ధిదారుడికి అందజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందికొండ మట్టారెడ్డి,ముంగి శివమరయ్య , కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు రూపని కృష్ణయ్య , సిరిశాల యాదగిరి, మొహమ్మద్ జానీభాష,మర్రి మల్లయ్య, కర్ణాకర్ రెడ్డి, పద్మనాభం ,సిరిశాల మల్లేష్, డీలర్ సైదాచారి, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

### కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి.. లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
### సిలిండర్లతో నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ మహిళలు

తుంగతుర్తి, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు గ్యాస్ బండలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీతయ్య మాట్లాడుతూ...బిజెపి ప్రభుత్వం ప్రజలపై బాదుడు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఎప్పుడు లేని విధంగా ఒకేసారి రూ.50 గ్యాస్ ధర పెంచి పేద ప్రజల పై భారం పెంచిందన్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్స్ బిగించి ట్రూ అఫ్, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజాలపై విధ్యుత్ భారాలు పెంచుతుందని విమర్శించారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లక్షల కోట్లు రూపాయలు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం సిగ్గు చేటన్నారు. దీంతో, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుందన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గ్రంధాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల సోమన్న,నాయకులు తెడ్డు హరిబాబు,



దూదిగాని లింగయ్య, నాలి మురళి,తాళ్ళపల్లి యాకయ్య,సమ్మడ పాషా,చిట్టీ, సాలయ్య,నగేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### - వ్యకాస నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

హుజూర్ నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):
ఈనెల 12న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు అనుబంధం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.




గురువారం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు వ్యవసాయం యాంత్రికరణ అయిన నేపథ్యంలో జీవించేందుకు రెక్కలు తప్ప ఇక ఎలాంటి జీవనఆధారం లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని కనీసం సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని ఉపాధి కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోగా ఇటీవల కాలంలో కేవలం ఏడు రూపాయల వ్యతిరేకించి చేతులు దులుపుకోవడం ఉపాధి కూలీలను అవమానించడమే అని ఆయన అన్నారు ఈ వేసవిలో మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు టెంట్లు పనిముట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కూలీలను హింస పెడుతూ పైశాచిక ఆనందం అనుభవిస్తున్నది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 12వ తేదీ జరుగుతున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధల పట్ల చర్చించి పోరాట కార్యక్రమం రూపొందించన్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ సిపిఐ హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల రమేష్ మామిడి నరసయ్య మామిడి వెంకయ్య జక్కుల రమణ పాల్గొన్నారు.

## కేంద్రం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి: ఉస్తేల సృజన

### గ్యాస్ సిలిండర్ల తో నిరసన

చింతలపాలెం, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):
కేంద్రం ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే



తగ్గించాలని రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన డిమాండ్ చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్పై రూ.2 చొప్పున, వంటగ్యాస్ పై రూ.50 పెంచడం ద్వారా పేద ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపింది” అని విమర్శించారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు తలవంచి, ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేయడం ఈ ప్రభుత్వ విధానమని ధ్వజమెత్తారు. పెరిగిన ధరల ప్రభావం కార్మిక వర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసరాల ధరలు పెరుగుతున్నా కేంద్రం స్పందించకపోవడం వల్ల ప్రజలు ఆర్థికంగా అణచివేతకు గురవుతున్నారు అని అన్నారు. ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, చిత్తులూరి వీరబాబు, భీం శెట్టి సత్యం, తాళ్లూరి సత్యం, గంధం కొండలు, గంగారెడ్డి వెంకటరెడ్డి, తన్నీరు శివ, రాకేష్, రమేష్, నాగిరెడ్డి, వెంకటి, శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘం నాయకురాలు హైమావతి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు జయవీర్ రెడ్డి

తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి):
మండలంలోని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామం నాయకునితండా లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇంటిని కూడా నిర్మించిన పాపాన పోలేదని, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు





మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా ఈ మండలాన్ని భూసమస్య పై రాష్ట్రంలోనే స్పెషల్ డ్రైవ్ క్రింద ఎంపికలో భాగంగా త్వరలో గిరిజన రైతులకు పట్టాలు అందజేస్తానని అన్నారు. విద్యుత్ కొరత కై నాయకుని తండాలో నూతన సబ్ స్టేషన్ నిర్మిస్తామని రైతులకు హామీనిచ్చారు. త్వరలో నూతన ఐకేపీ సెంటర్ ను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకులు మునినాయక్, మండల ఉపాధ్యక్షులు లాలు నాయక్, నాయకులు బిచ్యాలు, నాగేందర్, బిక్కు, హచ్చు, శౌరి, చినరామయ్య, కొండ, జబ్బార్, రమేష్, రాజు, మోతి, పాండు, రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

## గోమాతలకు గ్రాసం పంపిణీ

గరిడేపల్లి, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):
మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలోని గోమాతలకు గ్రాసం పంపిణీ చేశారు.మండల కేంద్రానికి చెందిన పాతకోటి శ్రీనివాస్ రెడ్డి –



లక్ష్మీ,కొలిపాక వెంకన్న-కవిత దంపతులు ఇద్దరూ రెండు ట్రాక్టర్ గడ్డిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్ట బక్కయ్య, ఎడవెల్లి వెంకటరెడ్డి, మోదాల గంగాధర్, శ్రీను, వీరస్వామి, కాశయ్య మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ్ రెడ్డికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

తుంగతుర్తి, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం తో విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, కిసాన్ మోర్చరాష్ట్ర కార్యవర్గ సభ్యులు తండా శ్రీనివాస్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి లు గురువారం ఆయన నివాసానికి వెళ్లి స్థానిక నాయకులతో కలిసి విక్రమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. వారి వెంట బీజేపీ సీనియర్ నాయకులు కంచర్ల నర్సింహా రెడ్డి, మేడబోయిన యాదగిరి సంతోష్ నాయక్,గుండ్ల సత్యనారాయణ, గుండగాని అంజయ్య, నాగరాజు, అబ్బగాని ఎల్లయ్య, మల్లయ్య, ముత్తయ్య, గట్టయ్య, తదితరులు ఉన్నారు.



## షిర్డీ సాయిబాబా మందిరంలో భక్తులకు అన్నదానం

### వైష్ణవ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
### అన్నదానంలో పాల్గొన్న 400 మంది భక్తులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి ):
కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో ఉన్న శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో గుగులోతు శ్రీహరి అఖిల దంపతుల కుమారుడు వైష్ణవ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా 400 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి చైర్మన్ నల్లపాటి నరసింహారావు ,కుటుంబ సభ్యులు బాబును





ఆశీర్వదించారు..ఈ సందర్భంగా గుడి చైర్మన్ మాట్లాడుతూ...జన్మదిన వేడుకల్లో కూడా భక్తులకు అన్నదానం చేయడం మహా అద్భుతమని అన్నారు.ప్రతి గురువారం అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, ముంద్ర సాంబశివరావు, కొల్లూరు శేషు, అలస్కాని సర్వేశ్వరావు, గుగులోతు వెంకటేశ్వర్లు సుమతి, గుగులోతు శ్రీహరి అఖిల,వెంకటేశ్వర్లు, పార్వతి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూర్ ఎం, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):
నిత్యం రద్దీగా ఉండే ఆత్మకూర్ ప్రధాన రహదారిపై కే హెచ్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు.. దీనిలో భాగంగా గురువారం




రోజున మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల నాయకులు మహిళ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ సందర్శించిన ఏంఈఓ

గరిడేపల్లి,ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):
ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ లో భాగంగా ఏంఈఓ ఛత్రు నాయక్ జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత






పాఠశాల,కీతవారిగూడెం జడ్పిహెచ్ఎస్, యంపీయుపిఎస్ స్కూల్స్ తాళ్ళ మల్కాపురం,సర్వారం, కుతుబుషపురం,గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలను సందర్శించారు.కంప్యూటర్ ల్యాబ్స్,సైన్స్ ల్యాబ్స్ గ్రంథాలయం,ఐఎఫ్పి ప్యానెల్స్,కిచెన్ షెడ్,గార్డెన్స్ ల ను పరిశీలించారు.పిల్లలో సృజనాత్మకతను వెలికితీయాలి అంటే పలు కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.తద్వారా విద్య పట్ల అవగాహన పెంపొందించుకోవ చ్చన్నారు.ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు ఎం. సువర్ణ,టీ.రవీందర్ రెడ్డి, డా,జె.ప్రసన్నకుమారి, యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు బి.గోవింద్,రాజారావు, శ్రీనివాసరావు,ఉపాధ్యాయు లు బుచ్చిరెడ్డి,నర్సిరెడ్డి, నాగేశ్వరరావు, మంగ,గోవిందు, వీరస్వామి,రంగయ్య, సుధాకర్ రెడ్డి,పిఆర్పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ లావణ్య

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంతోపాటు మొరిపిరాల సర్వేపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యము అన్ని మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.కేంద్రంలో రైతు సీరియల్ నెంబర్ను నమోదు చేయాలని సీరియల్ ప్రకారము కాంటవేయాలనీ కేంద్రంలో రైతులకు నీడ సౌకర్యం ఉండేలా చూడాలని కమిటీ సభ్యుల సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి బీసు చందర్ గౌడ్,రచ్చ గోవర్ధన్ గజరాజు కాశీనాథ్ జె.నగేష్ యాస ఇంద్రారెడ్డి బొబ్బల ఇంద్రారెడ్డి తుమ్మల నర్సిరెడ్డి కోరె బిక్షపతి గడ్డం దశరథ గౌడ్ పోతగాని మల్లేష్ గౌడ్ గుండె గాని ఐలయ్య గుండెగాని ఐలయ్య, బండారి సత్యనారాయణ ఏపిఎం పకీరయ్య, సీసీలు లోడి వెంకటేశ్వర్లు,లోడి భాస్కర్,ఏఈఓ మనీషా,శ్రీకర్, వివోఏలు లావణ్య,శ్యామల,నరసింహ, స్వప్న,శిరీష,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**రుద్రూర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామ గ్రామాల్లో పర్యటిస్తూ రాజ్యాంగం, అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలతో పాదయాత్ర చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్, రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ అన్నారు. గురువారం రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్, అక్బర్ నగర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్బర్ నగర్ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. పేద ప్రజలకు పంపిణీ చేసే సన్నం బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నం బియ్యం పంపిణీ చేయడం లేదని ధ్వజమెత్తారు. బిజెపి కలిబొల్లి మాటలు విని మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నిస్సార్, మాజీ ఎంపీటీసీ షేక్ గౌస్, తోట సంగయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అత్కురి మహేష్, డాక్టర్ రఫీ ఖాద్రి, కుర్మాజీ సాయిలు, సుదర్శన్ గౌడ్, పట్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల వ్యాధి భయం: గ్రామాల్లో స్థానికుల ఆందోళన



**రాజంపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** వీధి కుక్కలపై వ్యాపిస్తున్న తీవ్ర చర్మవ్యాధులు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో వీధి శునకాలు వైరస్ బారిన పడి వికృత రూపంతో కనిపిస్తున్నాయి. శరీరంపై జుట్టు రాలి, ఒంటినిండా పుండ్లు, రక్తం కారుతూ ఉండడంతో ఈ కుక్కలు మృత్యువాత పడుతున్నాయి. ఈ పరిస్థితి చూసిన స్థానికులు వీధుల్లో శునకాలు కనిపిస్తే పరుగులు తీస్తున్నారు. ఈ వ్యాధి కేవలం వీధి కుక్కలకే పరిమితం కాకుండా, కొన్ని పెంపుడు శునకాలకు కూడా సోకినట్లు సమాచారం. దీంతో యజమానులు చికిత్స చేయించిన తర్వాత వాటిని దూర ప్రాంతాల్లో వదిలేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యాధిగ్రస్త శునకం తిన్న ఆహారం లేదా తాగిన నీటిని మరో శునకం తీసుకుంటే వ్యాధి వ్యాప్తి చెందుతోందని స్థానికులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ కుక్కలు సంచరించే ప్రాంతాల్లోని దుమ్ము, ధూళి తొక్కిన వారికి కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండలంలోని గ్రామాల్లో అధిక శాతం వీధి కుక్కలు ఈ చర్మవ్యాధి బారిన పడినట్లు గుర్తించబడింది. గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్న ఈ శునకాల వల్ల ప్రజల్లో భయాందోళన నెలకొంది. అయితే, ఈ విషమ పరిస్థితిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన పశు వైద్యాధికారులు, పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి వరకు పట్టించుకోకపోవడంపై స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు స్పందించి వీధి కుక్కలకు చికిత్స చేయించాలి. లేదంటే ఈ వ్యాధి మరింత వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది, అని ఓ గ్రామస్థుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## తాత్కాలిక అధ్యాపకులను గుర్తించాలి

- మేనిఫెస్టో ప్రకారం మాట నిలబెట్టుకోవాలి - జీవో 21 రద్దు చేయాలి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10.** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల విశ్వవిద్యాలయాలలో సహాయ ఆచార్యుల నియామకానికై విడుదల చేసిన జీవో 21 ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఆ జీవోలో తాత్కాలిక అధ్యాపకులకు సంబంధించిన సర్వీసులు పరిగణలోకి తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా అన్ని అర్హతలు కలిగి ఉండి వివిధ విభాగాలలో తాత్కాలిక అధ్యాపకులుగా పనిచేస్తున్నామని, ఇప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేకపోయినా అర్ధాకలి, అరకొర జీతాలతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో తాత్కాలిక అధ్యాపకులకు 12 నెలల 50 వేల రూపాయలతో కూడిన వేతనం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తమ ఊసే మర్చిపోయారని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గతంలో ఈ సమస్యపై ప్రభుత్వానికి సంబంధించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు తమ గోడు వెళ్ళబోసుకుంటూ అనేకమార్లు వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. వారు ప్రతిస్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి మీ సమస్య తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 12 విశ్వవిద్యాలయంలో గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న సుమారు 1000 మంది తాత్కాలిక అధ్యాపకుల కుటుంబాలను రోడ్డున పడకుండా వెంటనే ప్రభుత్వం చర్య తీసుకుని తమను ఆదుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**నాగిరెడ్డి పేట్,మార్చి18(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మాసానిపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మాసానిపల్లి గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరయ్యాయని దాంట్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిబద్ధతతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి,జూకంటి గంగయ్య,బొల్లారం బాలయ్య,ప్రేమ్ కుమార్,రాఘవేందర్,పోలేపల్లి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోసానిపేట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** పోసానిపేట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి వైస్ చైర్మన్ పశు పతి ఏఎంసి సదాశివనగర్ చైర్మన్ సంగ్య నాయక్, ఏఎంసి డైరెక్టర్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుఫ్ పిఎసిఎస్ డైరెక్టర్లు ఉమామహేశ్వరరావు ప్రవీణ్ రెడ్డి, రామ్ రెడ్డి, భాస్కర్, వి డి సి అధ్యక్షులు శనగరం సాయిలు, రైతు కమిటీ అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి, అలాగే పిఎసిఎస్ సెక్రెటరీ బైరయ్య, గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో నిమ్మరసం పంపిణీ





**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగ కళ్యాణానికి హాజరైన భక్తులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు వివేకానంద ట్రస్ట్ సభ్యులు భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్,పడిగల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు బండి ప్రవీణ్, భూపతి శ్రీనివాస్, కడెం శ్రీకాంత్, నేరోళ్ల నాగరాజు, మైపాల్, అలాగే వివేకానంద ట్రస్టు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## శవాలై తేలిన అదృశ్యమైన ఇద్దరు బాలురు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 10** కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామ శివారులో ఇంట్లో నుంచి వెళ్లిన ఇద్దరు బాలురు కుంటలో శవాలై తేలిన ఘటన చోటు చేసుకుంది. మృతి చెందిన వారిని కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాకు చెందిన తేజావత్ సాయికుమార్ (16), భుక్యా సురేష్(15) గా గుర్తించారు. 3 రోజుల కింద అదృశ్యమైన వారు శవాలై తేలడంతో, మృతిపై తండావాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇద్దరు ముత్యంపేట గ్రామ కల్లు దుకాణంలో పనిచేస్తారని స్థానికులు తెలిపారు.

## ఫిర్యాదుదారులు పూర్తి వివరాలు ఇవ్వాలి

ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు తమ పూర్తి వివరాలు ఇవ్వాలని ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తులో తమ పూర్తి చిరునామా, సెల్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి ఇవ్వాలన్నారు. తద్వారా ఇచ్చిన ఫిర్యాదు ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నది, ఏ అధికారి విచారణ చేస్తున్నారు అనే విషయాలను మొబైల్ నెంబర్ ద్వారా పిటిషన్ దారులకు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. పారదర్శకత కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి: నల్లవెల్లి అశోక్



**రాజంపేట, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రైతులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని రాజంపేట సొసైటీ డైరెక్టర్ నల్లవెల్లి అశోక్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన కొత్తగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ధరల ద్వారా తమ శ్రమకు తగిన న్యాయ ప్రతిఫలం పొందొచ్చన్నారు. మార్కెట్ మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ధాన్యాన్ని విక్రయించే అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇది ఆర్థిక భరోసా కల్పించడానికై తీసుకున్న చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ రెడ్డి, సీఈవో వెంకటేశ్వర శర్మ, డైరెక్టర్లు సాయిబాబా, బాలయ్య, బసవయ్య, శ్రీరామ్ సురేష్, రైతులు కట్లకుంట్ల సిద్ధిరాములు, బూస సింహం, చింతల స్వామి, కోతి గంగారం, అహ్మద్ అలీ, శీను తదితరులు పాల్గొన్నారు.

## బిక్కనూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం: షబ్బీర్ అలీ



**రాజంపేట (బిక్కనూరు) ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. రైతులకు మద్దతుగా మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. రైతులు తమ ధాన్యాన్ని ఈ కేంద్రాల్లో విక్రయిస్తే వారం రోజుల లోపే వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం, అని తెలిపారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించి ప్రయోజనం పొందాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు భూమయ్య, పలువురు రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద స్థానికుల ఆందోళన




**రాజంపేట (భిక్కనూర్) ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద స్థానిక ఫోర్ వీలర్ వాహనదారుల నుంచి టోల్ ఫీజు వసూలు చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. గతంలో ఈ ప్రాంతంలో నివసించే వారికి ఉచిత అనుమతి సౌలభ్యం ఉండగా, ఇటీవల కొత్త యాజమాన్యం బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సదుపాయాన్ని రద్దు చేయడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ప్రతి రోజూ ఉద్యోగాల కోసం, వైద్య అవసరాల కోసం, వ్యవసాయ పనుల కోసం ఈ రహదారిని ఉపయోగించే స్థానిక వాహనదారులపై టోల్ ఫీజు విధించడం ఆర్థిక భారాన్ని కలిగిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన స్వంత మండలంలోని రోడ్డుపై ప్రయాణించడానికి డబ్బులు చెల్లించమంటారా? ఇది పూర్తిగా అన్యాయం, అని ఓ వాహనదారు తన ఆవేశాన్ని వెలిబుచ్చారు. ఈ సమస్యపై కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి జోక్యం చేసుకొని, స్థానిక వాహనదారులకు మినహాయింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. న్యాయవాదులు, వైద్యులు, రైతులు తదితర వర్గాలకు చెందిన వారు తిరిగి ఉచిత అనుమతి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, టోల్ ప్లాజా యాజమాన్యం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికుల ఆందోళన మరింత ముదిరుతోంది. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తూ స్థానికులు తమ నిరసనను తెలియజేస్తున్నారు. మా రోజువారీ అవసరాల కోసం ఈ రహదారిని వాడక తప్పని పరిస్థితిలో టోల్ ఫీజు విధించడం సరికాదు. గతంలో ఉన్న సౌలభ్యాన్ని పునరుద్ధరించాలి, అని ఓ రైతు తెలిపారు. ఈ విషయంపై త్వరలోనే చర్చలు జరిగి సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి సానుకూల స్పందన కోసం వారు ఎదురుచూస్తున్నారు.

## 183 కొనుగోలు కేంద్రాలు.. లక్షా 8 వేల మెట్రిక్ టన్నుల లక్ష్యం..

- ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్





**నాగిరెడ్డి పేట్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి):** జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 183 కొనుగోలు కేంద్రాలలో 1 లక్ష 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్, మాల్తుమ్మెద ప్రాథమిక సహకార సంఘం పరిధిలో వదలపర్తి, మాల్తుమ్మెద, పోచారం, బంజారా, ధర్మారెడ్డి గ్రామాలల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వరి ధాన్యంను తూకం వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం మేరకు మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 11 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లకు ఈ యాసంగి సీజన్ లో 183 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ,గతంలో జిల్లాలో 27 కేంద్రాల్లో కొనుగోలు చేసిన మహిళా సంఘాలకు ఈ సారి మరో 156 కేంద్రాలు సంఘాలకు అదనంగా 41 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నాదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని,వేసవి దృష్ట్యా త్రాగునీరు,నీడకోసం టెంట్,చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలనీ సిబ్బందికి ఆదేశించారు రబీ సీజన్ లో వడగండ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని కావున టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. 17 శాతం తేమ ఉన్న వడ్లను కొనుగోలు చేయవచ్చని, కొనుగోలు చేసిన ధాన్యంను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించాలని, ౖతులకు రెండు రోజుల్లో చెల్లింపులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో బ్యాంక్ లింకేజి ద్వారా 802 కోట్లు లక్ష్యం ఉందని,ఉపాధిహామీలో 22 లక్షల పనిదినాలు లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధికారి జగదీష్, ఎంపీడీఓ ప్రభాకర్ చారీ, మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,నాయకులు రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీ రాంగౌడ్,మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌమార ఉన్నత బాలికల గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు: సిడిపిఓ సౌభాగ్య





**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 10** పోషణ పక్షంలో పరిశుభ్రతపై అవగాహన శిష్యులలో ఇన్ఫెక్షన్ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిడిపిఓ సౌభాగ్య అవగాహన కల్పించారు. పిట్లం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ పోషణ పక్షంలో భాగంగా రెండవ రోజు పాల్గొన్నారు. పరిశుభ్రతలో భాగంగా చేతులు కడుక్కోవడం పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రక్త హీనత కలిగిన కౌమార దశలో, ఉన్నత బాలికలు, గర్భిణీ స్త్రీలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌభాగ్య, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

చిన్నకోడూరు,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): మండల పరిధి అల్లిపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏ. ఏ. పీ. ఎస్ .వైస్ .చైర్మన్ అక్కి అనిత సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోని



విద్యార్థులకు పరీక్ష పెన్నులు. ప్యాడ్స్. పెన్సిల్స్. పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలే ప్రైవేట్ పాఠశాలగా గవర్నమెంట్ పాఠశాలలే ముద్దు అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారమైన మా వంతు సహకారం అందించడం జరుగుతుందని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మహంకాళి అర్చన, ప్రధాన ఉపాధ్యాయులు సీతారాములు, కుంభాల శేఖర్, జంగంపల్లి శీను ,గోవిందరం బాలయ్య, దేవయ్య ,పవన్, తిరుపతి , శ్రీనివాస్,రాజు ,నాగరాజ్ ,శంకర్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు ఎకరాకు 70 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

చిన్నకోడూర్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి):
మండల పరిధి ఆయా గ్రామాలలోని అకాల వర్షాలకు నష్టపోయినపంటలకు .వరి.



మామిడి.మిరుప.దోస. పచ్చిమిర్చి. మొక్కజొన్న. పంటలకు 70 వేల రూపాయలు నష్టపరిహారం రైతులకు వెంటనే చెల్లించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ వడ గండ్ల వర్షానికి మండలంలోని తీవ్రత నష్టం జరిగిందని అన్నారు. ఆరుగాల కష్టం వృధా అయిందని కోతకు వచ్చిన పంట చేజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతన్నలను ఆదుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి .పాపయ్య గంగాపూర్ సూసైడ్ చైర్మన్ కనకరాజు, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ సదానందం గౌడ్, మాజీ సర్పంచులు శంకర్ ,మహేందర్, వ్యవసాయ అధికారి జయంత్ ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మ్యాకల కనకయ్య ముదిరాజ్

మర్కూక్ ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి ): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గుర్రాల యాదగిరి గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా



ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాట చెక్కల నర్సింలు చెక్కల రాములు అరకాల స్వామి బాలనర్సు కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కొమురవెల్లి,ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి)
కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కానుగుల లక్ష్మి కి ప్రభుత్వం నుంచి మంజూర్కైన 13500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు.ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు గౌడ్, గొల్లపల్లి ఆంజనేయులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి

చేర్యాల ప్రజాజ్యోతి:
చేర్యాల మండల పరిధిలో గురువారం తెల్లవారుజామున కురిసిన వడగళ్ల వర్షానికి మండల పరిధిలోని దానంపల్లి,అర్జునపట్ల,కమలాయపల్లి గ్రామాల్లో జరిగిన పంట నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ రావు పరిశీలించారు. పంటను పరిశీలించిన అనంతరం బోగేశ్వరరావు మాట్లాడుతూ మూడు గ్రామాల్లో సుమారుగా 185 ఎకరాల వరి పంట వడగళ్ల వర్షానికి దెబ్బ తిన్నట్లు నివేదికను ఉన్నతాధికారులు అందజేయనున్నట్లు తెలిపారు.



## పేదలపై మోయలేని భారాన్ని మోపుతున్న కేంద్రం

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

చేర్యాల ప్రజాజ్యోతి:
పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతూ బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. వంట గ్యాస్ పై రూ. 50 పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద జనగామ-సిద్దిపేట రాజీవ్ రహదారిపై గ్యాస్ బండతో సీపీఐ నాయకులు ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వచ్చిన పదకొండు సంవత్సరాల కాలంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు అనేకసార్లు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని మండిపడ్డారు. ఎన్నికల సమయాల్లో తగ్గిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ నిత్యవసర సరుకుల ధరలతో పాటు వంట గ్యాస్ కు మరోసారి రూ. 50 పెంచి సామాన్య ప్రజల రక్తాన్ని పీల్చుకు తింటున్నారని విమర్శించారు. ధరలు అదుపు చేయకుంటే బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి,



పొన్నబోయిన మమత, వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, మల్కని పార్థు, గజ్జల సురేందర్, బొజ్జ బాలకృష్ణ గౌడ్, మల్లం అంజయ్య, బూరుగు సత్తయ్య, అందె కిరణ్, తిగుళ్ల రాకేష్, బొల్లం స్నేహ, సిరిగిరి రాజు, పల్నాటి కృష్ణ, గోమవరపు నర్సయ్య, ఎండి. జహులమద్దిన్, యాదగిరి, లచ్చయ్య, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## నీటిలో నిలబడి సీపీఐ నాయకులు నిరసన

చేర్యాల ప్రజాజ్యోతి :
చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తా కొద్దిపాటి వర్షానికే



చెరువును తలపిస్తుండటంతో గురువారం సీపీఐ నాయకులు నీటిలో నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల పట్టణం పరిస్థితి పేరు పెద్ద ఊరు దిబ్బ అన్న చందంగా మారిందన్నారు.
పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తాలో ప్రతి మంగళవారం కూరగాయల సంత జరగడంతో పాటు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల ప్రజల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చెరువును తలపించడంతో ప్రజలు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అంగడి బజార్ చుట్టుపక్కల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టణ ప్రజలను ఏకం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, మల్కని పార్థు, గజ్జల సురేందర్, మల్లం అంజయ్య, బూరుగు సత్తయ్య, సిరిగిరి రాజు, గోమవరపు నర్సయ్య, ఎండి. జహులమద్దిన్, ఇస్తారి, కనకవ్వ, రాజవ్వ, మల్లవ్వ, లచ్చవ్వ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### -కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి

తోగుట ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ):
అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గాంధీ నియమితులై వంద సంవత్సరాలు అయినా సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్నిమండల కోఆర్డినేటర్ అంతుల శ్రీను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగాపూర్.ఎల్లారెడ్డి పేట.పెద్ద మాసన్ పల్లి.బండారు పల్లి.వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బానిసత్వంలో మగ్గుతున్న భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ప్రజలందరికీ సమానత్వం స్వేచ్ఛ ను ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశాడని,ప్రజల హక్కులను కాలరాసి రాజ్యాంగాన్ని మార్చేసి మళ్లీ మనుధర్మ శాస్త్ర పాలన తేవాలని ప్రయత్నం చేస్తున్న బీజేపీ కుట్రలను తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాజ్యాంగ పరిరక్షణకు పూనుకుంటారని మతోన్మాద శక్తుల కుట్రలను సాగనివ్వమని అన్నారు.ప్రజల హక్కులకు రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.గాంధీజీ శాంతి,బాబాసాహెబ్ అంబేద్కర్ సమతా సూత్రాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణాల పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.అలాగే రాజ్యాంగ రక్షణకు



జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్ళి రాజ్యాంగ పరిరక్షణకు నడుంకట్టాలని పిలుపునిచ్చారు . కార్యక్రమంలో .మైపాల్ రెడ్డి.పగాలా కొండల్ రెడ్డి.కుంభం బాల్ రెడ్డి. బుర్ర నర్సింలు.మెట్టు స్వామి.ఎన్న%శీ% భూపాల్ రెడ్డి.గంట రవీందర్. నారాయణరెడ్డి. దేవునూరి పోచ్చయ్య.పబ్బతి మల్లారెడ్డి.నర్సవ్వ.భూపాల్ రెడ్డి.బుచ్చాగౌడ్.రమేష్. బషీర్. నరసింహారెడ్డి. ప్రభాకర్ రెడ్డి. కిష్టయ్య.యాదగిరి. ఎల్లగౌడ్.స్వామి.నవీన్ భారత్. కరుణాకర్.మల్లేశం.యాదయ్య.తో పాటు తదితరులు పాల్గొన్నారు

## రంగల్ ఎల్కతుర్తిలో 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు పిలుపు

జహీరాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి న్యూస్)
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏప్రిల్ 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రచోత్సవ సభకు సంబంధించిన గొడ పత్రిక ను బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఈనెల 27న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రచోత్సవ సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 5 వేలకు పైగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళుతున్నారని అన్నారు. తెలంగాణ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని, పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి గెలిపించి పెద్ద తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేయనున్నారని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజి జడ్పీటీసీ స్వప్న భాస్కర్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,పాక్స్ చైర్మన్ మచ్చెందర్,సీనియర్ నాయకులు నామ




రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహిద్దీన్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచ్ శేఖర్ రెడ్డి, యువ నాయకులు మిథున్ రాజ్,నాయకులు గణేష్, చంద్రయ్య,దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ భాజపా, భారాస లకు వ్యతిరేకంగా పాదయాత్ర

కొల్చారం (ప్రజాజ్యోతి):
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దళిత మైనార్టీ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఏఐసీసీ అధినేత మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ల పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టామన్నారు.గురువారం భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యతగా ముందుకె లుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్



ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గంగభవాని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంగాయిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీ గా బయలుదేరి రంగంపేట చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ పరిరక్షణకై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ఆదేశానుసారం, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని గత పది పదకొండు సంవత్సరాల కాలం నుండి రాజ్యాంగానికి తూట్లు పొడిచి అనగారిన వర్గాలను ఏ విధముగా అణిచివేయాలని వారి హక్కులను కాలరాయాలని భారతదేశానికి కొత్త రాజ్యాంగాన్ని రచించి వాళ్ళ ఆలోచన ప్రకారం బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను అణిచివేసే కుట్రలను తిప్పి కొట్టడానికి ఈ యాత్ర చేపట్టడం జరిగిందని ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం గత 11 సంవత్సరాలుగా నానారకాలుగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలలో జరుగుతున్నటువంటి హింసలను హక్కులను కాలరాసి చట్టాలను తీసుకొచ్చి మన నెత్తిన పెట్టబోయే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమర్థిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకముగా యాత్ర చేపట్టడం జరిగిందని సాక్షాత్తు పార్లమెంటులో హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని క్యాబినెట్ నుండి అతని భర్త రఫ్ చేయాలని డిమాండ్ ను నిర్వర్తించకపోవడం ఏమిటని దేశంతో పాటు ప్రపంచంలో కీర్తిస్తు, అపర మేధస్సుతో రచించిన రాజ్యాంగాన్ని కించపరిచిన విధానాన్ని భారతీయులందరూ సహించబోరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ నినాదాన్ని ప్రతి గ్రామాన ప్రతి వాడలో తెలియజేయాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్రమ్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, యువత అధ్యక్షులు దర్జీ రాజు, మాజీ సర్పంచ్లు, బండి సుజాత రమేష్, మన్నె శ్రీనివాస్, శ్రీశైలం, సొసైటీ చైర్మన్ లు మన్నే రాములు,మంద నాగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గజిని వెంకట్ గౌడ్,యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్, అశోక్, శ్రీశైలం,చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,నెల్లి రాజు, ప్రశాంత్, ఆగం గౌడ్,కుమార్ గౌడ్, మన్నే కిష్టయ్య, పహాడ్, నగరం సుజాత నాగరాజ్, నాగరాజు గౌడ్, సంజీవ్ రెడ్డి,వివిధ హొదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయాలు "ధర్మరక్షణ"కు నిలయాలు

### మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి వైభవంగా వీరభద్రేశ్వర స్వామి ప్రతిష్టాపన

జహీరాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి న్యూస్)
ఝరాసంగం మండల్ హిందూ ధర్మ రక్షణకు దేవాలయాలు నిలయాలని, వాటి పరిరక్షణ మనందరిపై ఉంటుందని మహామండలేశ్వర్ బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్, ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కక్కరవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి ప్రతిష్ఠాపన





మహోత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం గణపతి పూజ, గోపూజ, రుద్ర యజ్ఞం, పూర్ణాహుతి, స్వామి వారికి జలాధి వాసం, మహా మంగళహారతి నిర్వహించిన అనంతరం వేదమంత్రాలు, భక్తుల మధ్య యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ధార్మిక సభలో సిద్ధేశ్వరా నందగిరి, వీరేశ్వర శివాచార్య మాట్లాడుతూ... దేవాలయాలు హిందూ ధర్మరక్షణకు నిలయాలని, నూతనంగా ఆలయం నిర్మించి నందుకు దేవాలయ ధర్మకర్తలకు వారు అభినందించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లి, తండ్రి, గురువులను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత రావు పాటిల్, కేతకి ఆలయ చైర్మన్ చంద్ర శేఖర్ పాటిల్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ పంజాబీ సభ ఆధ్వర్యంలో ఈనెల 13న గ్రాండ్ బైశాఖీ మేళా



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : పంజాబీ సంప్రదాయాలు కాపాడటం, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈనెల 13వ తేదీన గ్రాండ్ బైశాఖీ మేళా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పంజాబీ సభ అధ్యక్షుడు రవీందర్ సింగ్ సర్నా తెలిపారు. ఈ మేళా వివరాలు తెలిపేందుకు సికింద్రాబాద్ లో ఉన్న రాయల్ రెవ్ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఈవెంట్ హెచ్ఐసీసీ నోవోటెల్‌లో నిర్వహించనున్నామని చెప్పారు. ఈ మేళాలో ప్రముఖ పంజాబీ గాయకుడు గురుదాస్ మాన్ జీ ప్రత్యక్ష ప్రదర్శన, పాటియాలాకు చెందిన ప్రముఖ డాన్స్ బృందంచే భాంగ్రా, గిద్దా ప్రదర్శన, చండీగఢ్ కు చెందిన శశి ధీమన్ హాస్య ప్రదర్శనలు కలవన్నారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారిక ఆతిథ్య భాగస్వామిగా ఉంటుందన్నారు. మూడు నుంచి నాలుగు వేల మంది ఈ మేళాకు విచ్చేస్తారని తెలిపారు. సంగీతం, నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించనున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ పంజాబీ సభ సలహాదారులు సురేందర్ పాల్ సింగ్ సలుజా మాట్లాడుతూ తెలంగాణ పంజాబీ సభ 1963లో స్థాపించబడిందన్నారు. ఆరు దశాబ్దాలుగా ఈ పంజాబీ సభ సాంస్కృతిక వరంగా, సమాజ సేవ పరంగా ఎంతో కృషి చేస్తుందన్నారు. లోహ్రీ, బైసాఖీ, దివాలీ మిలన్ తదితర ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. భంగ్రా ప్రదర్శనలు, ఉత్సవ విందులు వంటి కార్యక్రమాలతో ఈ ప్రాంతంలో పంజాబీ సంస్కృతిని సజీవంగా ఉంచడంలో కృషి చేస్తున్నామన్నారు. ఎంతో పేరుగాంచిన దలేర్ మెహెంది, జస్బీర్ జస్సీ, హార్డ్ కౌర్, హన్స్ రాజ్ హన్స్, సుగంధ మిశ్రా, మీట్ బ్రదర్స్, సతీందర్ సర్తాజ్ తదితరాలకు ఆతిథ్యం ఇచ్చామన్నారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా సమాజ సంక్షేమానికి కూడా కట్టుబడి ఉన్నామన్నారు. విపత్తుల సమయంలో సహాయపడటం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం తదితర చేస్తున్నామన్నారు. మహిళా విభాగం పుల్కరి ద్వారా మహిళా సాధికారతకు తోడ్పడుతున్నామని తెలిపారు. చర్చలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ పంజాబీ సభ ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ కపూర్, హరీష్ శేఠీ, ప్రధాన కార్యదర్శి జోగిందర్ సింగ్ ముజ్రాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వలన శారీరక దారుఢ్యం పెరుగుతుంది

- శారీరక దారుఢ్యంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది
- మామిడిపల్లిలో ఎంపిఎల్ - 9 క్రికెట్ టోర్నమెంట్
- ముఖ్యఅతిథిగా హాజరై ఎంపిఎల్ -9 క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- బ్యాటింగ్ చేసి క్రీడాకారులకు ఉత్సాహపరిచిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి





నందిగామ, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) : క్రీడల వలన శారీరక దారుఢ్యం పెరుగుతుందని, శారీరక ధారుడ్డం పెరగడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, మానసిక ప్రశాంతత వలన క్రీడల్లో నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు అవకాశం లభిస్తుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామం లోఎంపిల్ -9 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. క్రికెట్ టోర్నమెంటులో క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ఎమ్మెల్సీ నాగరికత నవీన్ రెడ్డి కొద్దిసేపు వారితో క్రికెట్ ఆట ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన క్రీడాకారుని లోపల దాగి ఉన్న సహజ నైపుణ్యాలు బయటికి వెలువడుతాయని, అంతర్గత నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలనేదే తన ఉద్దేశం అని, క్రీడాకారులు పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ లు సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి, సోఫియా షఫీ, వార్డ్ మెంబెర్స్, రఘుపతి రెడ్డి, వెంకటేష్ రెడ్డి, అబ్బాస్, ప్రభు, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మొయినోదిన్, ఆశ్రప్, పురుషోత్తం రెడ్డి, వినోద్, అన్వార్ రాంరెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాంచెంద్రయ్య, క్రిష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధు, చంద్రశేఖర్ రెడ్డి, రాజు, మనోహర్, నిర్వాహకులు చిట్టి, చందు, మజీద్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక, అంబేద్కర్ జన్మదిన కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజులరామారం లో శ్రీ రామ్ నగర్ ఎ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక మరియు అంబేద్కర్ జన్మదిన కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను ఎంపీ ఈటల రాజేందర్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాటు కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరి వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు: నేమూరి సతీష్ గౌడ్, నేమూరి నరేష్ గౌడ్, నేమూరి రమేష్ గౌడ్, సురిగి లక్ష్మణ్ గౌడ్, ధార రాజేష్ ఖన్నా తదితర నాయకులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం సక్సెస్

- భారత రాజ్యాంగ నిర్మాతను గౌరవిద్దాం
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
- అహంకారంతోనే కేంద్రంలోని బిజెపి అంబేద్కర్‌ను అవమానించింది
- డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప





తాండూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి : భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే కుట్రలో భాగంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ ఆ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప కేంద్ర ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. గురువారం రోజు తాండూరు మండలం గోనూర్, వీర్ షెట్టిపల్లి, నారాయణపూర్ గ్రామాలలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, పలువురు యువ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అహింస శాంతి సిద్ధాంతాలను అలవరిచిన మహాత్ముని స్మరించుకుందాం, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగం ప్రపంచంలోని ఎన్నో దేశాలు మెచ్చుకుంటే మన దేశంలో మాత్రం బిజెపి సర్కారు భారత రాజ్యాంగాన్ని అవమానిస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం పట్ల కనీస అవగాహన లేనివిధంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రంపల్లి రాందాస్, హరీశ్వర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, యువ నాయకులు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీశైలం గౌడ్, వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్,నర్సింలు, విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ జగదీష్,ఇస్మాయిల్,కురువ మల్లప్ప,జర్నప్ప, యూత్ కాంగ్రెస్ నాయకుడు జగదీష్, మున్నప్ప, ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఈనెల 27న వరంగల్‌లో బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

- సభను విజయవంతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం
- పార్టీ ముఖ్య కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే పైలెట్





తాండూర్ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి : బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే రజతోత్సవ వేడుకలు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్నట్లు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం రోజు వికారాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే భారీ బహిరంగ సభకు తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు భారీగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభ కనివిని ఎరగని రీతిలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా గుర్తిరిగి సభకు తరలి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, తాండూర్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్,చెంగోల్ మాజీ యంపిటిసి గౌడి వెంకటేషం,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్, కరన్ కోట్ ఉప సర్పంచ్ హేమంత్ కుమార్, ఉన్నారు.

# ప్రధానమంత్రి ముద్ర యోజన "చిన్న"వాళ్లకు ఆర్థిక చేయూత

(వ్యాసకర్త శ్రీ ఎం. నాగరాజు, ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి, ఆర్థిక మంత్రిత్వ శాఖ)



2015, ఏప్రిల్ 8న గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించిన ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) ద్వారా భారత ఆర్థిక సమగ్రత దిశగా కీలక అడుగు పడింది. దీని ద్వారా కార్పొరేటేతర, వ్యవసాయేతర చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తల కోసం రూ.10 లక్షల వరకు రుణాలను ఎలాంటి పూచీకత్తు లేకుండా అందిస్తున్నారు. 2013 ఎన్ఎస్ఎస్ఓ సర్వే ఆధారంగా ఈ పథకం రూపకల్పన జరిగింది. తయారీ, వ్యాపారం, సేవల రంగాల్లోని దాదాపు 5.77 కోట్ల చిన్న వ్యాపార యూనిట్లు, ప్రధానంగా వ్యక్తిగత యాజమాన్య సంస్థలు సకాలంలో ఆర్థిక సహాయాన్ని పొందడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ఈ సర్వే వెల్లడించింది. ఆర్థిక సహాయం అందుకోవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు వారి వృద్ధికి ఆటంకంగా మారాయని సర్వే వివరించింది. అదనంగా, చిన్న పరిశ్రమల నిర్వాహకుల రుణ యోగ్యత సరిపడా లేకపోవడం, బ్యాంకుల క్లిష్టమైన నిబంధనలు, అవసరమైన లాంఛనాల గురించి అవగాహన లేమి వంటి అంశాలు సూక్ష్మ వ్యాపార రంగంలోని వ్యాపారులకు రుణాల లభ్యతను పరిమితం చేశాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం పీఎంఎంవై పథకాన్ని తీసుకువచ్చింది. తనఖాలు, గందరగోళంగా ఉండే నిబంధనలు, అధిక లావాదేవీ వ్యయాల వంటి సవాళ్లను పరిష్కరించడంలో ఇది ఒక ప్రత్యేకమైన రుణ పథకంగా నిలిచింది. తయారీ, వాణిజ్యం, సేవా రంగాల్లో ఆదాయాన్ని ఆర్జించే చిన్న వ్యాపార సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలను అందించేలా ఈ పథకాన్ని రూపొందించారు.

పీఎంఎంవై కింద, టర్మ్ లోన్‌లు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు రెండింటినీ కవర్ చేస్తూ, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు), మైక్రో ఫైనాన్స్ సంస్థలు (ఎమ్ఎఫ్ఐలు) సహా మెంబర్ లెండింగ్ ఇనిస్టిట్యూషన్స్ (ఎమ్ఎల్ఐలు) ఈ రుణాలను అందిస్తాయి. ప్రారంభంలో, శిశు, కిశోర్, తరుణ్ అనే మూడు వర్గాల కింద ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.10 లక్షల వరకు రుణాలు అందించారు. ఈ పథకం విజయవంతం కావడంతో, 'తరుణ్' కేటగిరీ కింద గతంలో రుణాలు తీసుకుని వాటిని విజయవంతంగా తిరిగి చెల్లించిన వ్యాపారుల కోసం ప్రభుత్వం "తరుణ్ ప్లస్" అనే కొత్త కేటగిరీని జోడించడంతో పాటు, రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచింది. పీఎంఎంవై ప్రారంభంతో, ప్రజలు బ్యాంకుకు పూచీకత్తుగా ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే రుణాలను పొందగలిగారు. దీనివల్ల సమాజంలోని అణగారిన, బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూరింది. పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు కూడా ఈ పథకం ద్వారా లబ్ది పొందారు. తమ పేరిట ఎటువంటి ఆస్తులు లేని వ్యక్తులకు రుణాలు ఇవ్వడానికి, రుణ చరిత్ర తగిన స్థాయిలో లేని.. బ్యాంకుకు తాకట్టు పెట్టడానికి ఎటువంటి ఆస్తులు లేని వ్యాపారులకు ఎక్కువ సంఖ్యలో సూక్ష్మ రుణాలు అందించేలా బ్యాంకులను ప్రోత్సహించడం కోసం భారత ప్రభుత్వం ఈ పథకం కింద రుణ మంజూరీకి హామీగా ప్రత్యేక క్రెడిట్ గ్యారంటీ నిధిని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం, భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ అయిన నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సీజీటీసీ లిమిటెడ్), ఈ పథకం కింద క్రెడిట్ గ్యారంటీ నిధులకు సంబంధించిన వ్యవహారాలు, కార్యకలాపాలను చూసుకుంటున్నది. అర్హులైన వారికి సులభంగా రుణం అందించడమే కాకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ దిశగా, ముఖ్యంగా శిశు కేటగిరీకి చెందిన రుణగ్రహీతల కోసం సరళీకృతమైన, వినియోగదారుల హితమైన దరఖాస్తు ప్రక్రియను రూపొందించారు. అలాగే, రుణగ్రహీతలు పీఎంఎంవై రుణాలను సౌకర్యవంతంగా పొందేందుకు డిజిటల్ వేదికలను కూడా అందుబాటులో ఉంచారు. దరఖాస్తుదారులు జన్ సమర్థ్ పోర్టల్, 59 నిమిషాల్లో పీఎస్‌బీ లోన్స్ వంటి ఆన్‌లైన్ పోర్టల్‌ల ద్వారా కూడా ఈ రుణం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఇది దరఖాస్తుదారు డేటా డిజిటల్ మూల్యాంకనం ఆధారంగా త్వరితగతిన, సమర్థంగా రుణ ఆమోద ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఇంకా, అనేక బ్యాం కులు, ఆర్థిక సంస్థలు తమ సొంత ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, మొబైల్ యాప్‌లను కూడా దీని కోసం ప్రారంభిం చాయి. కాగితం వినియోగాన్ని తగ్గించడం ద్వారా, వ్యక్తిగతంగా కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా రుణ దరఖాస్తులను క్రమబద్ధీకరించాయి. గత దశాబ్దంలో, ప్రజల రుణ అవసరాలను తీర్చడంలో గల ఇబ్బందులను పరిష్కరించడం ద్వారా భారత ప్రజల వ్యాపార నిర్వహణ స్ఫూర్తిని వెలికితీయడంలో పీఎంఎంవై కీలక పాత్ర పోషించింది. దేశంలో సూక్ష్మ సంస్థల వృద్ధికి ఇది ఊతమి చ్చింది. ఈ పథకం ద్వారా 52 కోట్లకు పైగా రుణాలు మంజూర య్యాయి. వీటి విలువ రూ. 33.54 లక్షల కోట్లు, దీని ద్వారా ఈ పథకం లబ్ధిదారుల్లో సుమారుగా 20శాతం మంది కొత్తగా వ్యాపారాలు ప్రారంభించారు. కాలక్రమేణా సగటు రుణ పరిమాణం దాదాపుగా రెట్టింపు అయింది. కిశోర్, తరుణ్ వర్గాల కింద మంజూరు చేసిన రుణాల్లో గణనీయమైన పెరుగుదల నమోదైంది. మంజూరు చేసిన మొత్తం రుణాల్లో ఇవి 65శాతం వాటా కలిగి ఉన్నాయి. ఏ కార్యక్రమం విజయమైనా నిజానికి దాని సమగ్రతతోనే ముడిపడి ఉంటుంది. ఆర్థిక సమగ్రతను ప్రోత్సహించడం, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం ద్వారా పీఎంఎంవై దేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఉంది. రుణాలు పొందే ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా, ఈ పథకం వెనుకబడిన వర్గాలు, మహిళలకు సంస్థాగత ఆర్థిక చేయూతను అందించడంలో కీలక పాత్ర పోషించింది. ముద్ర రుణాల్లో దాదాపు 50శాతం ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ వర్గాల వారికే మంజూరయ్యాయి. ముద్ర లబ్ధిదారుల్లో 68శాతం మంది మహిళా వ్యాపారవేత్తలు ఉండడం ప్రస్తావనారం. ఆర్థిక సమగ్రత, మహిళా సాధికారత, దేశ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో పీఎంఎంవై సాధించిన విజయం, 2047 నాటికి ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ సాధిం చాలనే దార్శనికత పట్ల భారత ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

## మాతా శిశు ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలి

- కెవిపిఎస్, ప్రజా సంఘాల డిమాండ్



తాండూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి : తాండూర్ పట్టణ శివారులోని మాత శిశువు ఆసుపత్రిలోని వైద్యుల నిర్లక్ష్యం కారణంగా పుట్ట బోయే పసి కందు మృతిపై తగు చర్యలు తీసుకోవా లని కెవిపిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం రోజు తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏవో సందీప్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా కేవీపీస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎస్సి ,ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య మాట్లాడుతూ తాండూరు పట్టణ శివారులోని మాత శిశు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే పసికందు కడుపులోనే చనిపోయిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్న పిల్లలకు,పేద ప్రజలకు సరైన వైద్యం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే చిన్న చిన్న రోగాలకు కూడ హైదరాబాదు లోని గాంధీ, ఉస్మానియా హాస్పిటల్ పంపిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించె విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిని సదర్శించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ పి ఎస్ ప్రతినిధి లక్ష్మప్ప, మహాత్మా జ్యోతి బా పూలే, అంబేద్కర్ సంఘం నాయకులు రఘుపతి, కెవిపిఎస్ నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్యువల్ డే వేడుకలు





రాయికోడ్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రంలో టీచర్ మంజుల ఆధ్వర్యంలో అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మూడు నుంచి నాలుగు సంవత్సరాల పిల్లలు యొక్క తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మంచి అలవాట్లు, ఆట పాటలు ,కథ సంభాషణ, శాస్త్రీయ పరిజ్ఞానం మొదలైన కార్యక్రమాలు తల్లుల ఆధ్వర్యంలో పిల్లలతో చేపించి చూపించడం జరిగింది. మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఆట పాటలు, చదువు నేర్చుకుని పై చదువుల గురించి కొంతమంది విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖదీర్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్వేత, కమలమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 25 వసంతాలు పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ


- ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) : బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా, అందుకు సన్నాహకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగా రావు ఆధ్వర్యంలో మియాపూర్‌లోని అతిథి ఫంక్షన్ హాల్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు నాయకులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సాయిబాబా రోజాదేవి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభను ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు,ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా,శ్రీనివాస్, బాబూమియా,జమీర్ సలీం, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంతన్న నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంది

– మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారీ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.అనునిత్యం అణగారిన వర్గాల అభివృద్ధికి అండగా ఉంటానని అలాగే నియోజకవర్గంలో స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందాన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి సామాజిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

ధర్మపురి,ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి):
ధర్మపురి పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ.పి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు., వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు.





ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పైన భవనం రెండు కోట్ల తో నిర్మిస్తున్న పనులను 70% పూర్తయిందని ఇంకా 30% పనులను తుది దశకు రెండు నెలల్లో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు పనులను వేగవంతం పెంచాలని పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులు ఆదేశించారు, ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను తొలగించాలి ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసుధన్, ఎమ్మార్వో కృష్ణ చైతన్య. ఎంపీడీవో డి సి హెచ్ ఎస్ రామకృష్ణ హెల్త్ సూపర్డెంట్ రవి కాంట్రాక్టు సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ ఆస్పత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆది

కోనరావుపేట: ఏప్రిల్.10 (ప్రజాజ్యోతి)



మండల కేంద్రంలో గత సీజన్లో ఐకేపీ సెంటర్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి వచ్చినప్పుడు కొనుగోలు కేంద్రంలో లైట్లు లేక రాత్రి పూట ఇబ్బంది అవుతుంది అని గౌరవ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకు వెళ్లగా అధికారులతో మాట్లాడి ఒక ట్రాన్స్ఫార్మర్ తో పాటు అక్కడికి అవసరం అయినా స్థంబాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసిన పనులు పూర్తి కాలేవని తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి 2రోజులలో పనులు పూర్తి చేయాలనీ ఆదేశాలు జారి చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఈ రోజు పనులు పూర్తి చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేలా కృషి చేసిన ప్రభుత్వ విప్ %డ%వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి కోనరావుపేట రైతులు నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రాచపల్లి లో 5లక్షల సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించిన ఎంపీడీవో

ఇల్లందకుంట,ఏప్రిల్10, ( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామ అభివృద్ధి లో భాగంగా 5 లక్షల సీసీ రోడ్డు ను



ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి తెలుపగానే 5 లక్షల రూపాయలు మంజూరు చేసి సిసి రోడ్డు నిర్మాణానికి సహకరించినందుకు రాచపల్లి గ్రామ ప్రజల పక్షన ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

కోనరావుపేట:ఏప్రిల్.10(ప్రజాజ్యోతి) రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు.గురువారం కోనరావుపేట మండలం రామన్నపేట, కొలనూర్ గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ దేశమంతా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర ను చేపట్టారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీలో తీర్మానించడం, అమలు చేయడం గొప్ప నిర్ణయం అని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి, సత్యం గణేష్ వీరబోయిన తిరుపతి సత్యం కర్రోళ భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా దొంగ అరెస్టు

- 25 లక్షల విలువగల బంగారు ఆభరణాలు స్వాధీనం
- వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి
- దొంగతనాలు నియంత్రణ కు పోలీసులకు ప్రజలు సహకరించాలి
- అనుమానిత వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారమివ్వాలి
- జిల్లా ఎస్పి అశోక్ కుమార్ సూచనలు



జగిత్యాల క్రైమ్, ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి):
నేరస్థుడు: బక్క శెట్టి కొమరయ్య ఏ రేగుల అజయ్ కుమార్ తండ్రి: కొమరయ్య, వయస్సు: 53 సంవత్సరాలు, కులము: ముదిరాజ్, నివాసము: తిలక్ నగర్ ,మంచిర్యాల టౌన్, స్వస్థలము: రాజారం గ్రామం మల్యాల మండలం జగిత్యాల జిల్లా, వృత్తి: దొంగతనాలు చేయడం. ఎనేరస్థుని యొక్క పూర్తి నేర చరిత్ర: ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చినాడు.మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసువారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు.2018-2021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాల కు చేయడ%శీ% జరిగింది. జగిత్యాల పట్టణంలో ని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తేదీ 09-04-2025 బుధవారం రోజున జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ లో చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా సమయం 06:00 గంటలకు అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పంచుల సమక్షం లో పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది. నేరస్థుడు ప్రత్యేకించి దొంగతనాలు చేయడానికి అతని వద్ద ఎలాంటి వస్తువులను తీసుకునిపోడు అతిగా మద్యం తాగి దొంగతనానికి వెళ్ళిన ప్రాంతంలో దొరికిన వస్తువులతోనే తలుపుల యొక్క తాళాలు గొల్లంలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతుంటాడు.
జిల్లా లో నేరస్థుడు తేదీ:28-03-2025 రోజున





అరవిందనగర్, జగిత్యాల వద్ద తేదీ:16-03-2024 రోజున హనుమాన్ వాడ జగిత్యాల వద్ద తేదీ:18-01-2025 రోజున పురాణిపేట జగిత్యాల వద్ద తేదీ:16-02-2025 రోజున గణేష్ నగర్ జగిత్యాల వద్ద తేదీ:23-02-2025 రోజున పద్మనగర్, జగిత్యాల వద్ద తేదీ:07-03-2025 రోజున గోవిందుపల్లి, జగిత్యాల వద్ద తేదీ:18-03-2025 రోజున కృష్ణనగర్, జగిత్యాల లో ఇలా పలు దొంగతనలకు పాల్పడి బంగారు ఆభరణాలు మరియు నగదు ఎత్తుకెళ్లినాడు. పైన తెలిపిన అన్ని కేసులలో రికవరీ అయిన మొత్తం బంగారం - 286.570 గ్రాములు(28.6 తులాలు) విలువ అందాద 25,00,000/- రూ || ఇట్టి దొంగను పట్టుకొని అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ పోలీస్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ రివార్డు అందజేసి అభినందించారు

### వేసవి లో జరిగే దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు.

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి అదేవిధంగా ఆదమరచి నిద్రపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.
విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.
సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలి.

# ఇందిరా భవన్ లో జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం

జగిత్యాల క్రైమ్, ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం రోజున మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సమావేశంలో మాట్లాడారు.అఖిల భారత



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ గా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన గాంధీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విధానాలను సమాజానికి తెలిపేందుకు బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం చేపట్టినం.కాంగ్రె స్ పార్టీ రాజ్యాంగ నిబంధనల నైతిక విలువలు కాపడమే కోసం ముందుకు రావాలి. రాజ్యాంగ నైతిక విలువల గురించి నేను మాట్లాడితే ఎమ్మెల్యే సంజయ్ ఉలిక్కి పడడం ఎందుకు. మా తాతల..తండ్రుల కెళ్ళి కాంగ్రెస్ పార్టీ మాదే అంటూ.మీకు అనుకూలంగా అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీ.అనుకూలంగా రాకపోతే తిరుగుబాటు ఇదేనా మీ సిద్ధాంతం.అప్పుడున్న పరిస్థితులలో 1962 లో డి హనుమంత రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టికెట్ రాని వారు ప్రతిపక్షం లో.1972 లో బలహీన వర్గాలకు చెందిన బి రాములు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే భూస్వాములు,పెట్టుబడి వర్గాలు ఒక్కటయ్యి జే దామోదర రావు బలపరచి, రాములు ను ఓడించాయి.చొక్కరావు కాంగ్రెస్ పార్టీ నీ వీడి కరీంనగర్ నుండి జనతా పార్టీ నుండి పోటీ చేశారు. మీకు అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీ.లేకపోతే ఏ రాజకీయ పార్టీ అవకాశం వస్తే అదేనా మీ పార్టీ. దేశంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసిన.అంజయ్య గొప్ప ప్రజాస్వామ్య వాది.రాజకీయాలకు పంచాయతీ సమితి ఎన్నికలను ప్రత్యక్షంగా నిర్వహించడంతో నా లాంటి వారికి పోటీ చేసే అవకాశం వచ్చింది.సమితి అధ్యక్షుడిగా విజయం సాధించిన.నేను ఒక్కడిని మినహా.ఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితుల్లో 13 మంది అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార పార్టీ కాంగ్రెస్ అయినప్పటికీ నా ఆలోచన విధానానికి అనుగుణంగా నేను పార్టీ మారలేదు ప్రతిపక్షంలోనే ఉన్న.దీన్ని నేను తప్పు పట్టడం లేదు అప్పుడున్న పరిస్థితిని అప్పటికి పార్టీ ఫిరాయింపు చట్టం లేదు.కాంగ్రెస్ పార్టీ మీ ఇంట్లో పుడితే బయటకు ఎందుకు పోయినట్లు అని సంజయ్ కుమార్ ను నిలదీశారు.1984 లో నవంబర్ 23 లో ఉమ్మడి శాసన సభ రద్దు చేశారు.స్వాతంత్ర్య ఉద్యమం తర్వాత దేశం ప్రాణాలు ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారు. ఇందిరా గాంధీ త్యాగానికి చలించిపోయి కాంగ్రెస్ లో చేరాను. టీడీపీలో రామారావు ను విభేదించి మంత్రి పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ లో చేరిన విషయాన్ని గమనించాలి.నాలుగు దశాబ్దాల రాజకీయంలో ఏనాడు చలించలేదు. కాంగ్రెస్ పార్టీ విధానం నాకు శిరోధార్యం.పార్టీ ఆదేశాల మేరకు 2008 లో కేసీఆర్ పై కరీంనగర్ ఎం పీ గా పోటీ చేసిన. 2014 లోఉమ్మడి కరీంనగర్ నుండి ఒక్కడిని ఎన్నికయ్యను.294 సభ్యుల్లో కేవలం 24 మంది కాంగ్రెస్ సభ్యులుబుంటే అందులో నేను ఒకడిని.ప్రతిపక్ష అభ్యర్థిగా ఉంటానని తెలిసి కూడా జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించారు. జగిత్యాల ప్రజల రుణం తీర్చుకోలేనిది. నా బాధ్యత నా కర్తవ్యంగా భావించి బోర్నాపల్లి వంతెన అవసరం ఉందని వివరించి, నిధులు మంజూరు. చేయించగలిగాను.2019 లో పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా ఏకైక సభ్యుడిగా గెలిపించారు. ఎమ్మెల్సీ నాకు రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తిని ఇచ్చింది.శాసన మండలి లో బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై ఒక్కడినే పోరాటం చేసిన.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల సైనికుడిగా కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్న.రాజ్యాంగ పరిరక్షణ కోసం మాట్లాడుతున్న. కార్యకర్తలకు మనోధైర్యం చెప్పాల్సిన బాధ్యత నాపై లేదా.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చెమటోడ్చి అధికారంలోకి తీసుకు వచ్చారు. బీఆర్ ఎస్లో 10 ఏళ్లు దౌర్జన్యం చేశారు.బీ ఆర్ ఎస్ దౌర్జన్యం తట్టుకోలేక యువకుడు సారంగాపూర్ అడవుల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు నిజం కాదా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి పై రౌడీ షీట్ ఓపెన్ చేయించారు. టీ ఆర్ ఎస్ లో చేరనందుకు తుంగురు సర్పంచ్ ను సస్పెండ్ చేయించారు.
ఇంకా మీ దౌర్జన్యం గురించి ఎన్ని చెప్పాలి. ఇవి చాలవా.ఐదేళ్లు పరోక్షంగా మరో ఐదేళ్లు ప్రత్యక్షంగా పాలన చేశారు కదా ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని సంజయ్ కుమార్ కు జీవన్ రెడ్డి సవాలు విసిరారు. డబుల బెడ్రూమ్ ఆవిర్భావం ఎక్కడి నుండి వచ్చింది.ఈ ఆలోచన విధానానికి రూపకల్పన చేసింది నేను.జగిత్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని ప్రభుత్వ భూమితో పాటు రైతుల నుండి భూమి సేకరించి, వారసత్వంగా ఆస్తి అనుభవించేలా 200 ఎకరాల్లో 4000 వ్యక్తిగత ఇళ్లు మంజూరు చేయించి, నిర్మాణం చేపట్టినం.అప్పుడు కేటాయించిన ఇండిపెండెంట్ హౌస్ విలువ ప్రస్తుతం రెండు లక్షల కన్నా అధికముగా ఉన్నది.స్వతంత్రంగా ఇంటిని పూర్తి చేస్తే జీవన్ రెడ్డి కి, కాంగ్రెస్ ఎక్కడ పేరు వస్తుందో అని, ఇళ్లు కూల్చి వేసి, డబుల్ బెడ్రూమ్ చేపట్టడం నిజం కాదా అని నిలదీశారు వాస్తవాలు చర్చకు రావాలి.డబుల్ బెడ్రూమ్ లో మౌలిక వసతుల కల్పన కోసం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన.డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఎన్నికలకు ముందే పట్టాలు పంపిణీ చేశారు కదా. కేసీఆర్ కు సన్నిహితునివి కదా. మౌలిక వసతులు ఎందుకు కల్పించలేదు.నిధులు ఎందుకు తీసుకురాలేదు.జగిత్యాల లో మెడికల్ కళాశాల ఏర్పాటు విధాన పరమైన అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేశారు.రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగానే జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఐటిఐ కలశాలలు మంత్రి శ్రీధర్ బాబు అప్గ్రేడ్ చేశారు.అభివృద్ధి ప్రజాస్వామ్యం లో పౌర హక్కు. అభివృద్ధి చేయడానికి ఏ ముసుగు వేసుకోవాల్సిన అవసరం లేదు. బోర్నపల్లి వంతెన ప్రజల హక్కుగా భావించి కెసిఆర్ నుండి మంజూరు తీసుకువచ్చి, 70 కోట్ల నిధులు మంజూరు చేయించిన.ఉమ్మడి రాష్ట్రంలో జేఎం టియు ఒకటే కేటాయిస్తే అది జగిత్యాలలో జే ఎం టీ యూ కలశాల ఏర్పాటు చేసిన. వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన.కోరుట్ల లో రత్నాకర్ రావు వెటర్నరీ కలశాల ఏర్పాటు చేశారు శాతవాహన యూనివర్సిటీ మంజూరు చేయించిన.నాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల లో నిరంతరం నీటి సరఫరా చేసిన. తైబజార్ చిట్టి రద్దు చేయించిన. అధికారంలో ఉన్నప్పుడు బలహీన వర్గాల హక్కులు కాపాడాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఏం పీ టీ సీ మృతి చెందితే ఆ సీటు ఖాళీ గా ఉందని మండల అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు.జగిత్యాల మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కు మానసిక క్షోభతో రాజీనామా చేశారు.బలహీన వర్గాల హక్కులు కాపాడాలని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పంచాయతీ రాజ్ చట్టంలో సవరణ చేపట్టి, స్థానాలు భర్తీ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దల సహకారం తో రాయికల్, పొలస, బీర్పూర్ సీపీడబ్ల్యు స్కీమ్ కోసం 15 కోట్లు మంజూరు చేయించిన. కేంద్రం ఎన్నికల పంచ్ న్యాయ్ లో రాహుల్ గాంధీ భాగంగా పార్టీ ఫిరాయిస్తే సభ్యత్వం రద్దు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి ఏవిధముగా కట్టుబడి ఉందో ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన వారికి ప్రాధాన్యత ఇస్తామని మీనాక్షి నటరాజన్ స్పష్టంగా చెప్పారు.ఎవరు ఎన్ని ఆడాంకులు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడమే నా లక్ష్యం. రాహుల్ గాంధీ నీ ప్రధాన మంత్రి నీ చేయడమే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లక్ష్యం అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి అన్నారు.

# బలోపేతమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తల కసరత్తు

### రామగిరిలో బీజేపీ కార్యకర్తల సమీక్షా సమావేశం

రామగిరి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :
రామగిరి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్



నేతృత్వంలో పార్టీ క్రియాశీల సభ్యులు, ప్రధాన కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర స్థాయిలో బీజేపీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మార్గనిర్దేశాన్ని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఇతర పార్టీలు ప్రజలను వాగ్దానాలతో మభ్యపెడతాయని విమర్శించిన లక్ష్మణ్, బీజేపీ మాత్రం దేశాభివృద్ధికి అంకితంగా పని చేస్తోందని అన్నారు. బీజేపీ అమలు చేస్తున్న పథకాలపై గ్రామస్థాయిలో చైతన్యం క ల్పి ం చా ల్సి న అవసరముందని, ప్రతి కార్యకర్త పార్టీ అజెండాను ప్రజల వరకు తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలంతా సమిష్టిగా శ్రమించాలన్నారు. వార్డు స్థాయి నుంచి జడ్పీటీసీ స్థాయి వరకు పోటీ చేసే దిశగా ముందస్తుగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు తోట్ల రాజు, సీనియర్ నాయకులు నాంసాని మహేష్, మహిళా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి, కొత్త కమలాకర్, కృష్ణ, ఇరుగురాళ్ల సంపత్, చిదురాల శివ, కందుల మహేష్, , బత్తిని శివకుమార్, రంజిత్ కుమార్, గసిరెడ్డి నాగరాజు, ముక్కెర మణికంఠ, కలికోట రమణచారి, మైదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత ఒలంపియాడ్ లో విద్యార్థినికి ప్రథమ స్థానం

చొప్పదండి, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి):
జిల్లాస్థాయి గణిత ఒలంపియాడ్, హమ్మింగ్ బర్డ్



విభాగంలో చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని అర్ఫ సిద్దిక(8వ తరగతి) మొదటి స్థానం సాధించింది. జిల్లా విద్యాశాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టెస్టులో విశేష ప్రతిభ కనబరిచిన సిద్దికను ప్రిన్సిపల్ సుధాకర్ అభినందించారు. సిద్దిక ఉన్నత స్థానానికి ఎదిగి ఆదర్శ పాఠశాలకు ఆదర్శం కావాలని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

### ఐసిడిఎస్ ఏసిడిపిఓ రత్తమ్మ

కల్లూరుఏప్రియల్10(ప్రజా జ్యోతి ):
వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ రత్తమ్మ అన్నారు. కల్లూరు మండల పరిధిలోని




వీరబ్రహ్మేంద్ర కాలనీ, కిష్టయ్య బంజర్ అంగనవాడి కేంద్రాలలో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని సూచించారు.చేతులు శుభ్రపరచుకునే ఏడు దశల గురించి క్షేత్రస్థాయిలో చేసి చూపించి వివరించారు. సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ వ్యక్తిగత,ఇంటి ఆవరణ,పరిసరాలు పరిశుభ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన పద్ధతుల గురించి వివరించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా కుటుంబం మొత్తం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరువంచ సెక్టార్ సూపర్వైజర్ భవాని,అంగన్వాడీ టీచర్లు సరస్వతి, పద్మజ తల్లులు పాల్గొన్నారు.

## దీర్ఘాయుష్మాన్ భవ

### రేగన్న జీవితం ప్రజలకే అంకితం
### రేగన్న పుట్టినరోజుని పురస్కరించుకుని పేదలకు అన్నదానం..
### టిఆర్ఎస్ నాయకుడు నవతన్

కొత్తగూడెం, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :
ప్రజలకు అత్యంత ఆప్తుడు.. గిరి పుత్రుడు.. బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నవతన్, కర్నె మురళి మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అత్యంత సన్నిహితుడు, తెలంగాణ లో



టిఆర్ఎస్ పార్టీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించిన రేగ కాంతారావు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవిని అలంకరించాలని ఆకాంక్షించారు. భద్రాద్రి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు అత్యంత ఆప్తుడుగా మనసున్న మహారాజుగా ఉన్న రేగ కాంతారావు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం భగవంతుడుగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాచిరెడ్డి అఖిల్, మధు, సీమకుర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పారితోషికాలు తక్షణమే విడుదల చేయాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్ విజయ్ కుమార్

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్నఎన్యుమరేటర్లకు ,సూపర్వైజర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పారితోషికాలు వెంటనే చెల్లించాలని గురువారం భద్రాచలం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి నారాయణ ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ నెలలో జరిగిన కుటుంబ సర్వే లో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు పారితోషికాలు చెల్లించకుండా జాప్యం చేయడం తగదని, వెంటనే పారితోషికాలు విడుదల చేయాలని అన్నారు. దీనిపై స్పందిస్తూ ఎంపీడీవో సంబంధిత జిల్లాఅధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొమరం. శ్రీనివాస్, మండల సహధ్యక్షులు ఎం. రమేష్ చంద్, కోశాధికారి ఎస్. ఆశాలత, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల కార్యదర్శి కెఎం కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి,ఏప్రిల్ 10,ప్రజాజ్యోతి :
అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో గురువారం టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



చేతుల మీదుగా 74 మంది లబ్ధిదారులకు 22 లక్షల 32వేల ర ూ ప ా య ి ల న ు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి నేల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు నేర్చుకున్న వారికి సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుల కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్ , నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, శంకర్, బానోత్ రవి,మధురెడ్డి, శంకర్, భద్రు, బుర్ర ధర్మయ్య గౌడ్, మంగీలాల్, చందర్ సింగ్, సంజయ్, బోడ సరిత, సునీల్, బొడ్డు అశోక్, నగేష్, ఈశ్వర్, సురేందర్, వెంకట్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే బిజెపి కేంద్ర ప్రభుత్వం వాక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చింది

### బిల్లును వెంటనే రద్దు చేయాలి
### ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీమైనారిటీ అధ్యక్షుడు ఎస్కే అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
స్థానిక వక్ఫ్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ చట్టాన్ని ఉ



పసంహరించుకునే వరకు దశల వారిగా నిరసన చేపడతామని ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాలేద్ సైపుల్లా అన్నారు. ఖమ్మం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని తెలిపింది. సవరణలను పూర్తిగా రద్దు చేసే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. దేశంలోని ముస్లిం సమాజం ఎలాంటి భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై తమతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టనున్న వక్ఫ్ బచావో ర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. లిఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఉమర్, సయ్యద్ ఫరీద్ ఖాద్రి, సయ్యద్ గౌస్, షేక్ రియాజ్, మహమ్మద్ గౌస్, ఆవాజ్,మహమ్మద్ మజీద్ భాయ్,మమ్మద్ ముక్రం ఖాన్,సయ్యద్ మహమూద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి : మున్సిపల్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ గురువారం కార్యాలయంలోని రాజీవ్ వికాస పథకం దరఖాస్తు సేకరణ ప్రక్రియ అప్లికేషన్ సమర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు పలువురు దరఖాస్తు దారులతో మాట్లాడుతూ వారు ఏ యూనిట్లనే ఎంచుకున్నారు అనేది అడుగుతూ అప్లికేషన్స్ క్షుణ్ణంగా చదివి యూనిట్ సంబంధిత పనిలో ఎంత మేరకు అనుభవం ఉంది ఎలాంటి కార్యాచరణ చేసుకున్నారు కుటుంబ సభ్యులతో తోడ్పాటు ఉందా అనే విషయాలను వారి నుంచి వాకప్ చేశారు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దగ్గర నుంచి ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ,ఆధార్ , ఆదాయ ధ్రువీకరణ పత్రం ,కుల దృవీకరణ పత్రలతో కలిపి దరఖాస్తు చేసుకుంటున్నారా లేదా అనేది పరిశీలించారు అంతే ఇప్పటివరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా లేదా అనేది పరిశీలించి ప్రతి ఒక్కరి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.



## కుర్నవల్లిలో పంటను బురదపాలు చేసిన సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి

### పోలీస్ స్టేషన్లో ప్రదీప్ రెడ్డిపై కేసు నమోదు

తల్లాడ, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి న్యూస్ ):
తల్లాడ మండలం లో కుర్నవల్లి గ్రామానికి చెందిన వేమిరెడ్డి పద్మావతి



మహిళ రైతు తన పొలమును కౌలుకు ఇచ్చి పొలంలో శ్రీ వరి సాగు చేశారు. అదే గ్రామానికి చెందిన ఐలూరి ప్రదీప్ రెడ్డి , గతంలో వేమిరెడ్డి పద్మావతి కి సంబంధించిన ఎల్ఐసి చెక్కును ఫ్రోజరీ సంతకంతో తల్లాడ సహకారా పరపతి సంఘం బ్యాంకులో డ్రా చేసుకున్న విషయంపై వేమిరెడ్డి పద్మావతి తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఇదే కక్షతో కుర్నవల్లి గ్రామంలో 189/ఈ సర్వే నెంబర్ లో గల రెండు ఎకరాల పొలంలో శ్రీవారి సాగు చేశారు . రైతు పొలం దగ్గర లేని సమయంలో అదే గ్రామానికి చెందిన ఐలూరి సత్యనారాయణ రెడ్డి (డ్రైవర్ సత్యం), ట్రాక్టర్ తో పొట్ట దశలో ఉన్న సుమారు ఎకరం వరి పంట చేతికి వస్తున్న దశలో ట్రాక్టర్ తో దమ్ము చేయించి పంటను నష్టం చేశాడు. పంట నష్టం లక్షా ముప్పై వేల వరకు ఉంటుందని రైతు వివరించారు. పొట్ట దశలో చేతికి వస్తున్న శ్రీవరి సాగు పంట పొలాన్ని నష్టం చేసిన సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజా ప్రతినిధులు, కోరుతున్నారు. గడిసిన ఐదు సంవత్సరాల కాలంలో రైతులను మోసం చేసి సొసైటీలో లక్షలాది రూపాయలు దోచుకున్నప్పటికీ, ఫోర్జరీ సంతకాలతో ఎల్ఐసి చెక్కు డ్రా చేసిన విషయంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంతో సొసైటీ చైర్మన్ ఆగడాలకు అంతులేకుండా పోతుందని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మహిళా రైతు వేమిరెడ్డి పద్మావతి కోరారు.

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య
### సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 32వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు రత్నావత్ వీరమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించాల్సిన విషయం అని అన్నారు. ఈ పథకంపై ప్రభుత్వం 13500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దయానియంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలకు శత విధాల ప్రయత్నిస్తోంది తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కండల్లో ఆనందాలు, హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కంటెస్టెంట్స్ కార్పొరేటర్ దివ్య శంకర్ నాయక్, ఏలూరి రజినీ,



బిక్కసాని స్వరూప, ఊరుకొండ చంద్రిక తడితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలు పెంచి నడ్డి విరుస్తున్నారు


### కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదవాడి బతుకు భారంగా మారుతుంది..
### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం..
### సిపిఐ మండలశాఖ ఆధ్వర్యంలో ధర్నా

అశ్వారావుపేట, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి:
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచి పేదవాడి నడ్డి ఇరుస్తున్నారని, వారి విధానాల వల్ల బతుకు భారంగా మారుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మండిపడ్డారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ నిత్యవసర ధరల పెంపుపై సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి తాహాసిల్దార్ కృష్ణప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సయ్యద్ సలీం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ పేదవాడి స్థితిగతులు మారడం లేదని,






అధికారంలోకి వచ్చిన ప్రధాన పార్టీల నాయకులు వారి సొంత ప్రయోజనాల కోసమే రాజకీయాలను వనరులుగా చేసుకుంటున్నారన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారి జీవన విధానాలను మార్చాలన్న ఆలోచన ప్రభుత్వాలలో ఉన్న నాయకులకు కలగడం లేదన్నారు. అధికారంలోకి వచ్చేటప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయటం పక్కన పెట్టి ప్రజలకు అవసరమైన నిత్యావసరాలను పెంచుతూ ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయన్నారు. మతాలను అడ్డం పెట్టుకొని ఎక్కువకాలం అధికారాన్ని పొందలేరని ప్రజలే వారికి గుణపాఠం చెప్పి త్వరలోనే గద్దె దించుతారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నియంత్రత్వపోకడికి, దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ తమ భావాజాలాలతో కలిసి ముందుకు నడుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇచ్చిన మాట తప్పితే ప్రజాక్షేత్రంలో వేటు తప్పదన్నారు. సిపిఐ పార్టీ ఎన్నో త్యాగాలను చేసిందని, ప్రజలకు అవసరమైన సమయంలో వారి సమస్యలపై పోరాటం చేసేందుకు వెనకాడబోమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తామని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు పఠాన్ జలాల్, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, పట్టణ సహాయ కార్యదర్శి చెక్క బలరాం, దోమల అనిల్, బోత్తయ్య, కొనకళ్ళ శీను ,చీపుర్ల సత్యవతి, షేక్ రిజ్వానా ,గద్ద సూర్యకుమారి, షేక్ రసూల్ బి, కణితి శ్రావణి, పాలవలస రోహిణి, వేమన లక్ష్మి, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఐఎన్ టిఎస్ ఒ ఒలింపియాడ్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

కొత్తగూడెం, ఏప్రిల్ 10 , ప్రజాజ్యోతి :
స్థానిక భజన మందిర్ రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్ టిఎస్ ఓ ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబర్చి స్టేట్ లెవెల్ ప్రైజ్ గెలుచుకున్నారు. జనవరి నెలలో జరిగిన రెండవ లెవెల్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులలో 145 మంది విద్యార్థులు బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు గెలుచుకున్నారు. 5వ తరగతికి చెందిన డి. తనుష్ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ గెలుచుకోగా, 8వ తరగతికి చెందిన పి. రుద్విక మొదటి బహుమతిగా టాబ్ గెలుచుకుంది. బహుమతులను కొత్తగూడెం మండల ఎం. ఇ. ఓ ప్రభుదయాళ్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పాటశాల యాజమాన్యం విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఏ.జీ.యం జయప్రకాష్ విజేతలను ఉద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి. యస్. ఎన్ మూర్తి, కోఆర్డినేటర్ వెంకట్, మాధవి, డీన్ రామకృష్ణ, సి- ఇంచార్జి హరికృష్ణ, ఇంచార్జి స్రవంతి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

### - ధరలు పెంచి పేదలపై భారం మోపిన మోడీ గద్దె దిగాలి - వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, సిపిఎం,సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఖాళీ సిలిండర్లను ఉంచి, మహిళలు కట్టెల పొయ్యిని వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ సిపిఐ ఎమ్మెల్యే మాస్ లైన్ జిల్లా నాయకులు కెచ్చల కల్పనలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల



ప్రయోజనాలు కాపాడుతూ వారికి అనుకూలమైన విధానాలు అమలు చేస్తోందని, పేదలపై భారాలు మోపుతోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధర తగ్గినప్పటికీ భారతదేశంలో మాత్రం బిజెపి ప్రభుత్వం గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ విధానాల వల్ల రోజు, రోజుకు నిరుద్యోగం, పేదరికం అసమానతలు తీవ్రమవుతున్నాయని, ఉపాధి అవకాశాలు దెబ్బతినడంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపిని గద్దె దించటానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి, టౌన్ కమిటీ సభ్యులు యు జ్యోతి, కనక శ్రీ, కుంజా శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, సిపిఐ నాయకులు నాయుడు, మహేష్, శ్రీనివాస్, కుమారి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు శివ, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఇల్లందు బార్ అసోసియేషన్

ఇల్లందు, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :
ఇల్లందు బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు గురువారం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ





సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఖాళీగా ఉన్న సిబ్బంది కొరతను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ఉమా మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడు ఎస్. కే. యండి ఖాసిం, సంయుక్త కార్యదర్శి చినుముల నవీన్ కుమార్, కోశాధికారి మూడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శాంటో డొమింగాలో ఘోర ప్రమాదం



మొదటిపేజీ తరువాయి..

ఈ ఘోర ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు కూడా చేపట్టారు. ఎమర్జెన్సీ ఆపరేషన్ కూడా ఇంకా కొనసాగుతూ ఉన్నాయి. అయితే ఇప్పటివరకు ఎంతమంది ఈ ప్రమాదంలో చనిపోయారో సరిగ్గా తెలియడం లేదు. లోకల్ మీడియా రిపోర్టు ప్రకారం 500 నుంచి 1000 మంది వరకు ఈ నైట్ క్లబ్‌కు హాజరైనట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం 12:44 ఈ ప్రమాదం జరిగింది. అయితే ఈ క్లబ్ కెపాసిటీ కేవలం 700 మాత్రమే.. మరి 1000 మంది వరకు ఎలా అనుమతించారో తెలియడం లేదు. ఈ ప్రమాదంలో పాపులర్ సింగర్, ఒక గవర్నర్, ఇద్దరు బేస్‌బాల్ ప్లేయర్స్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ వీడియోలో డొమినికన్ సింగర్ రబ్బి పెరేజ్ స్టేజ్ పైన పెర్ఫార్మ్ చేస్తున్నాడు. ఆ సమయంలోనే రూఫ్ టాప్ విరిగి పడిపోయింది. ఒక్కసారిగా అక్కడ ఉన్న వారంతా ఉరుకులు, పరుగులు తీస్తు కేకలు వేశారు. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు పైకప్పు కూలిన సమయంలో వారంత భూకంపం వచ్చిందేమో అనుకున్నారట. శిథిలాల కింద



చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. కానీ శిథిలాలు ఎక్కువ స్థాయిలో పేరుకుపోవడంతో కాస్త ఆలస్యం అవుతుంది. అయితే స్టేజ్ షో నిర్వహించిన పేరేజ్ కూతురు జిలింకా ప్రకారం ఇంకా ఆయన బతికే ఉన్నారని తెలుస్తోంది. అయితే, ఈ ఘటనలో చనిపోయింది ఎక్కువ మంది రాజకీయ నేతలు, క్రీడాకారులని తెలుస్తోంది. శిథిలాల తొలగింపులో 370 మందికి పైగా రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు. శిథిలాలను తొలగించడంలో తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్టీల్ ఉండడంతో ఆలస్యం అవుతుంది. వాటినే కట్ చేస్తూ బతికున్న వారిని ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఇక్కడ డెడ్ బాడీలో కూడా తొలగించే పనిలో ఉన్నారు. క్రేన్ సహాయం కూడా తీసుకున్నారు. ఇక బాధిత కుటుంబ సభ్యులు అంతా అక్కడికి చేరుకున్నారు. తమవారి కోసం వెతుకుతూ ఆ ప్రాంతం అంతా విషాద ఛాయలో అలుముకున్నాయి. ప్రెసిడెంట్ అభిందర్ కూడా ఘటన స్థలాన్ని చేరుకొని ఆరా తీశారు. అయితే ఈ క్లబ్ మాత్రం 50 ఏళ్లకు పైగా నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం ఉదయం వరకు నిర్వహిస్తారు. ఇక్కడ ప్రత్యేక డాన్సులు వంటివి నిర్వహిస్తారు. రిపబ్లిక్ అనేది హైతితో హిస్పానియోలో అనే ఐలాండ్ షేర్ చేసుకుంటుంది. 11 మిలియన్ల టూరిస్టులు 2024లో సందర్శించారు అని టూరిజం అధికారిక మంత్రి తెలిపారు. టూరిజం ద్వారా ఈ దేశం 15% జీడిపిని పొందుతుంది. ఇక్కడ కరేబియన్ దీవులు, మ్యూజిక్, నైట్ లైఫ్ ఎంతో ప్రత్యేకం.

## కానిస్టేబుల్ పోస్టులకు ఎట్టకేలకు మోక్షం

మొదటిపేజీ తరువాయి..

మొత్తం 15,644 కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి సంబంధించి రెండేళ్ల క్రితం అంటే 2023 ఏప్రిల్ 30న రాత పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో 12 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని పలువురు అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ప్రిలిమినరీ కీని నిపుణుల కమిటీకి ప్రతిపాదించి దాని సిఫార్సుల ఆధారంగా 2023 మే 30న తుది ఆన్సర్ కీ విడుదల చేసింది. అయితే కొందరు అభ్యర్థులు దాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ పిటిషన్లపై విచారించి నాలుగు ప్రశ్నలను తొలగించాలని ఆదేశించింది. దీంతో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆ తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. అది ఏకసభ్య ధర్మాసనం తీర్పును పక్కనపెట్టి.. మొత్తం 12 ప్రశ్నలను ఉస్మానియా యూనివర్సిటీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సంయుక్తంగా ఏర్పాటు చేసే స్వతంత్ర నిపుణుల కమిటీకి నివేదించాలని 2024 జనవరి 1న ఆదేశించింది. నాలుగు వారాల్లోపు కమిటీ పరిశీలించి రిక్రూట్‌మెంట్ బోర్డుకు సిఫార్సు చేయాలని, అలాగే నియామకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2024 జనవరి 24న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ నియామకాలు చేపడితే తుది తీర్పునకు లోబడి ఉంటాయని పేర్కొంటూ సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరి 2న మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తాజాగా ఆ పిటిషన్‌పై విచారణ జరిగిన సుప్రీంకోర్టు ధర్మాసనం బోర్డు తీరును తప్పుబట్టింది. హైకోర్టు తీర్పు ప్రకారం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి రెండునెలల్లో మొత్తం నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే ఇప్పటికే పూర్తైన 15,474 మంది అభ్యర్థుల నియామకాలను డిస్టర్బ్ చేయకుండా మిగిలిన 854 పోస్టుల నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ ఎస్ఎల్‌పీని రద్దు చేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

# పెరిగిన ఇసుక ధరతో భారమైన సొంతింటి కల

## ప్రజాపాలనలో కరువైన ఇసుక

### ప్రభుత్వ పనులంటూ సిసి రోడ్ల టోకెన్లు పేరుతో ఘరానా మోసం.!



**ఇసుక ధర అమాంతం పెరిగిపోయింది. సొంతింటి కల భారమవుతుందని సామాన్యులు వాపోతున్నారు. ప్రభుత్వం తరఫునుంచి ఇసుక క్వారీలు ఏర్పాటు చేయకపోవడం వలన ఇసుక దళారులు దొంగ దారిలో ఇసుక తీసుకువచ్చి 5000 నుంచి 6000 వరకు ఒక ట్రాక్టర్ ఇసుకను అమ్మడం వల్ల సామాన్య బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలమైన మేము సొంతిల్లు నిర్మించుకోవాలంటే ఎంతో భారమైందని ప్రజలు బాధ వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక ట్రాక్టర్ ఇసుక 3000 నుంచి 3500 వరకు ఉన్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల ఆదేశాల మేరకు ఇసుక ట్రాక్టర్లను ఎక్కడికక్కడే పట్టి వేయడం వల్ల అమాంతంగా ఇసుక రేటు పెరిగిపోయింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ఆంక్షల మధ్య అక్రమంగా రవాణ జరుగుతున్న ఇసుక పై పోలీసు, అటవీ శాఖ ల నిఘా నేపథ్యంలో నే ఇసుక ధరలు**

టేకులపల్లి,ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి:

### ప్రజా పాలనలో కరువైన ఇసుక

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల వద్దకు పాలన అంటూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు పలికిన మాటలు, అధికారంలోకి వచ్చాక సామాన్యుడి సొంతింటి కల నెరవేరలేకుండా పోతుందని సామాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు. సిమెంటుకు, ఐరన్ రాడ్లకు విపరీతంగా రేట్లు పెరగడంతో పాటు, మండలాల్లో అందుబాటులో ఉన్నటువంటి వాగులలో, వంకలలో దొరికే ఇసుక సామాన్య గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కంచం నిండా అన్నం ఉన్న తినలేని పరిస్థితి అయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇసుకను అతి తక్కువ ధరకు అందించి సామాన్య సొంతింటి కల నిజం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వ పనులంటూ సిసి రోడ్ల టోకెన్ల పేరుతో ఘరానా మోసం

ప్రభుత్వ అభివృద్ధి పనులంటూ ఉచిత ఇసుక బ్యానర్లు పెట్టుకొని 5000 రూపాయలకు స్థానిక టేకులపల్లి ప్రజలకు అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పకడ్బందీగా కట్టడి చేస్తున్నామని అధికారులు తెలుపుతున్న ఇసుక దళారులు భాజాప్తుగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యదేచ్ఛగా ఇసుక అమ్మకాలను జరుపుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేవలం ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఉపయోగించే ముందు మాత్రమే వాటికి బ్యానర్లు టోకెన్ స్లిప్పులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే సామాన్య ప్రజలకు సొంతింటి కల నిజం చేయడానికి ప్రభుత్వ అధికారులు స్వయంగా ఇసుక తోలుకోవడానికి అనుమతులను జారీ



చేస్తే అతి తక్కువ ధరకు సామాన్య ప్రజలకు ఇసుక దొరుకుతుందని ప్రజల కోరుతున్నారు.

టేకులపల్లి ఎస్ఐ పోగులసురేష్ ను ఇసుకపై వివరణ కోరగా .. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పకడ్బందీగా అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పెట్రోలింగ్ నిర్వహిస్తూ అతి కష్టమైన రాంపులకు కూడా వెళ్లి మరి పట్టుకొని స్వాధీన పరుచుకుంటున్నాం అని ఎస్ఐ పోగుల సురేష్ తెలిపారు. టేకులపల్లి తహశీల్దార్ ను వివరణ కోరగా... పేద ప్రజలు సొంతిల్లు నిర్మించుకునేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది తరపు నుంచి మీరు నిర్మిస్తున్నటువంటి ఇల్లు గాని, ప్రహరీ గోడ గాని, బాత్రూమ్స్ గాని వాటికి ఎంత ఇసుక పడుతుందని ఒక నమూనా రాపించుకొని మన ఇసుక సైట్ లో అప్లై చేసుకోవాలని వారు తెలిపారు. ఇలా అప్లై చేసుకోవడం వల్ల అతి తక్కువ ధరకు ఇసుక అందుతుందని వారు తెలిపారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయమైన చర్య

### -రాష్ట్రవ్యాప్తంగా డీజెఎఫ్ నిరాహార దీక్షలు చేపట్టాలి : జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి డీజేఫ్

పెద్దపల్లి, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి): జిల్లా డీజేఎఫ్ అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ అధ్యక్షతన మోటపలుకుల వెంకట్ మాట్లాడుతూ జర్నలిస్టుల వైద్యం కొరకు రియంబర్స్మెంట్ ఇవ్వాలన్నారు.







జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ డీజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలను చేపడుతున్నట్లు డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఈరోజు పెద్దపల్లి జిల్లా డీజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్షకు కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నిరాహార దీక్షను ప్రారంభించారు. పెద్దపెల్లి చేపట్టిన ఈ నిరాహార దీక్ష సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఇలాంటి నిరాహార దీక్షలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయా జిల్లాల నాయకులకు పిలుపునిచ్చారు. నిరాహార దీక్షకు విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో50 శాతం ఫీజును మినహాయింపు ఇవ్వాలని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న నిరుద్యోగ జర్నలిస్టులకు నెలకు 15 వేల రూపాయల గౌరవ వేతనాన్ని ఇవ్వాలని, జర్నలిస్టులపై బనాయిస్తున్న అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా, ప్రమాద బీమా తోపాటు, 10 లక్షల రూ.వరకు అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞాన పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ దీక్షలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు కోల శ్రీనివాస్, పలువురు రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా నాయకులు, రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ నాయకులు, మహిళా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలను లూటి చేసి కార్పోరేట్ల ఖజానా నింపుతున్న మోడీ

### అధిక ధరలతో దోపిడికి పాల్పడుతున్న కేంద్రంపై తిరగబడాలి

### పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాల ఉదృతిని పెంచుతాం

### గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ఖాళీ సిలిండర్లతో ర్యాలీ, ధర్నా

కొత్తగూడెం , ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :
గ్యాస్, ఇందన, నిత్యావసర సరుకుల ధరలను అడ్డుగోలుగా పెంచుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ఖజానాను నింపుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య,



సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, నిత్యావసరాల ధరలు, ఇందన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ఖాళీ సీలిండర్లతో ర్యాలీ నిర్వహించారు, అనంతరం అమరవీరుల స్తూపం సెంటర్లో మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడేళ్ళ మోడీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతున్నారని, నిత్యావసరంగా ఉన్న వంట గ్యాస్ ధరను మునుపెన్నడూ లేని విధంగా పెంచి భారం మోపుతున్నారన్నారు. కార్పోరేట్ కంపెనీలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలను పెంచుకునే వెసులుబాటు కల్పించిన కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులు గ్యాస్ ధరల పెరుగుదలతోమరింత కష్టాల్లోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబ భారాన్ని మోసే మహిళలను ఇబ్బందుల్లోకి నెట్టివేస్తే వారి ఆగ్రహాన్ని పాలకులు చవిచూడక తప్పదని హెచ్చరించారు. పెంచిన గ్యాస్, పెట్రో ఉత్పత్తులు, నిత్యావసర సరుకులను సామాన్యులకు అందుబాటులోకి తేవాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు జి వీరాస్వామి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, రత్నకుమారి, ధనలక్ష్మి, జె గట్టయ్య, ధర్మరాజు, యూసుఫ్, పాటి మోహన్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, దుర్గ, విజయలక్ష్మి, శ్రీను, జహీర్, విజయలక్ష్మి, షమీమ్, రసూల్, వినయ్, చందర్, విన్నారని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బీజేపీదే అధికారం

మొదటిపేజీ తరువాయి..

పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్న జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967